700878
STATE INFORMATION CENTRE ANDHRA PRADESH HY

VISALAANDHRA VIJAYAWADA PHONE No 376

4 పేజీలు 7 నయాపైసలు రిజిష్టర్డు నెం A 203

జంటనగరాల్లో విద్యార్థుల జనరల్ సమ్మెకు పిలుపు

హైదరాబాద్, జూలై 16

ఫీజును హెచ్చించినందుకూ, యూనివర్శిటీ అధికారుల నిరంకుశ వైఖరికి నిరసనగా రేపు 17 వ తేదీన జంటనగరాల్లోని విద్యార్థులంతా జనరల్ సమ్మె జరపవలసిందిగా ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థుల ఉన్నతాధికార కమిటీ నేడు విజ్ఞప్తి చేసింది

రేపు యూనివర్శిటీ ఆవరణనుండి ఊరేగింపు బయలుదేరుతుంది నిజాం కాలేజీవద్ద బహిరంగసభ జరుగుతుంది.

విశాలాంధ్ర

సంపుటి 11] - విజయవాడ • 17 జూలై 1961 సోమవారం • [సంచిక 113

సాధ్యమైనన్ని హెచ్చు స్థానాలకు పోటీ చేయడానికి సంయుక్త మహారాష్ట్ర సమితి నిర్ణయం

నాగపూర్, జూలై 16

వచ్చే జనరల్ ఎన్నికల్లో సాధ్యమైనన్ని హెచ్చు స్థానాలకు పోటీ చేయాలని సంయుక్త మహారాష్ట్ర సమితి నిర్ణయించింది సమితి అధ్యక్షుడు శ్రీ యస్ ఎ డాంగే ఇక్కడ మాట్లాడుతూ పి ఎస్ పి తో ఎన్నికల ఒడంబడికకు సమితి తనంతట తానుగా యత్నించదన్నారు

కేరళ స్థానిక సంస్థల ఎన్నికలలో త్రిపక్ష కూటమి ఒడంబడిక

కమ్యూనిస్టుపార్టీని ఓడించేందుకు ముస్లింలీగ్‌తో కాంగ్రెస్ ఎన్నికల సర్దుబాటు

* * *

అయినా తాము ఎ. ఐ. సి. సి. ఆదేశాన్ని పాటిస్తున్నామని కాంగ్రెసు నాయకుని బుకాయింపు

ఎర్నాకుళం, జూలై 15

కేరళ స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీని ఎదుర్కొనేందుకై కాంగ్రెస్, ప్రజాసోషలిస్టుపార్టీ, ముస్లింలీగ్‌లు కలసి నేడొక ఒడంబడికకు వచ్చాయి

ఇక్కడ జరిగిన ఈ మూడు పార్టీల సంప్రదింపుల కమిటీల సంయుక్త సమావేశంలో పై ఒడంబడికకు తుది స్వరూపమిచ్చారు

ఒడంబడిక ప్రకారం మూడు పార్టీలు ముక్కోణపు పోటీలు లేకుండా చేయడానికి శాయశక్తులా కృషి చేస్తాయట ఏ విధంగానైనా సరే కమ్యూనిస్టుపార్టీని ఓడించడమే పరమ లక్ష్యంగా పెట్టుకొని తామంతా కలిసి పనిచేయాలనే అవగాహనకువచ్చారని సమావేశానంతరం మూడు పార్టీల ప్రతినిధులు నేడు పత్రికల వారితో చెప్పారు.

స్థానాల కేటాయింపు, అభ్యర్థుల నియామకం మొదలగు వివరాల నిర్ణయం పైన పేర్కొన్న ఒడంబడిక పరిధిలో మూడు పార్టీలకు చెందిన ఆయా జిల్లా కమిటీలే నిర్ణయిస్తాయని వారన్నారు.

తాము చేసుకొన్న ఒడంబడికకు ప్రాతిపదిక ఏమిటో వివరిస్తూ కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సి కె గోవింద నాయర్ ఇలా చెప్పారు

(కుల, మత సంస్థలపట్ల కాంగ్రెసు వైఖరిని గురించి) "ఎ. ఐ సి సి పంపిన ఆదేశంలోని తాత్పర్యాన్ని ప్రదేశ్ కాంగ్రెసు పాటిస్తుంది అయితే అదే సమయంలో కేరళలో ప్రస్తుతమున్న ప్రభుత్వ స్వభావం దృష్ట్యా ఇప్పటి పరిపాలనకు విఘాతం కలిగించకుండా జాగ్రత్తవహిస్తాము. కాంగ్రెసు, ముస్లింలీగుతో సంబంధం పెట్టుకోదు ముస్లింలీగ్ కు, కాంగ్రెసుకు ఎన్నికలలో సంయుక్త వేదిక అనేది వుండదు మా వైఖరిని ముఖ్యమంత్రి కేరళ ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు అయిన శ్రీ పట్టం థానుపిళ్ళెకు, ముస్లింలీగ్ నాయకులకు వివరించాము వారు మమ్మల్ని స్పష్టంగా అర్థం చేసుకొన్నారు

ముస్లింలీగ్ కోసం కాంగ్రెస్ ప్రచారం చేయబోదు అందువల్ల, మేము ఎన్నికల్లో ప్రతి ముస్లింలీగ్ అభ్యర్థిని వ్యతిరేకిస్తున్నామని అర్థం తీయకూడదు. అని శ్రీ గోవిందన్ నాయర్ అన్నారు ప్రజాసోషలిస్టుపార్టీతో, కాంగ్రెస్ కూటమి యథాతథంగా కొనసాగుతుందన్నారు

ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుని వివరణ

కేరళ ప్రజాసోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ శ్రీధరన్ మాట్లాడుతూ తమ పార్టీకి ఒకవైపు ముస్లింలీగ్‌తోను, మరోవైపు కాంగ్రెస్‌తోను, ఉన్న పొత్తు కొనసాగుతుందని అన్నారు

మూడు పార్టీల ప్రతినిధుల చర్చల్లో కమ్యూనిస్టులను ఓడించడానికి శాయశక్తులా కృషి చేయాలనీ, అందుకని త్రికోణపు పోటీలు లేకుండా చేయాలనీ నిర్ణయించుకొన్నామని చెప్పారు

ముస్లింలీగ్ వైఖరి

ముస్లింలీగ్ కాంగ్రెసు పార్టీలు ఎన్నికల్లో [illegible] పోటీచేసే వప్పటికీ, ప్రజాసోషలిస్టుపార్టీ, ముస్లింలీగ్ ల మధ్య ఎన్నికల ఒడంబడిక కొనసాగుతుందనీ, ముక్కోణపు పోటీ లేకుండా చేయడమే మూడు పార్టీల ప్రధాన లక్ష్యమనీ అన్నారు

గత జల సేతు బంధనం

మద్రాసు, జూలై 1

తిరుచ్చి, తంజావూరు జిల్లాలలో ఇటీవల వచ్చిన వరదలవల్ల సముద్రం పాలైన నీటితో మూడు మెట్టూరు రిజర్వాయర్లను నింపవచ్చునని మద్రాసు రెవెన్యూ బోర్డు సభ్యుడు శ్రీ వైద్యనాథన్ నేడు విలేకరులతో చెప్పారు మెట్టూరు రిజర్వాయరులో 9800 కోట్ల ఘనపుటడుగుల నీరు నిల్వచేయవచ్చు శ్రీ వైద్యనాథన్ వరదలకు గురిఅయిన ఈ జిల్లాలలో పర్యటించి నేడు మద్రాసుకు తిరిగి వచ్చారు

1,27,000 మంది అంగోలా కాందిశీకులు

జెనీవా, జూలై 15

పోర్చుగీసు వలస పాలన రాక్షసత్వానికి గురైన 1,27,000 మంది కాందిశీకులు [illegible] కాంగోలో వున్నారనీ, వీరిసంఖ్య రోజురోజుకు పెరుగుతున్నదనీ ప్రస్తుతం ఇక్కడకు వచ్చిన రెడ్‌క్రాస్ సొసైటీ ప్రధాన ప్రతినిధి జోర్డన్ జొరడస్ నేడిక్కడ చెప్పారు.

ఉస్మానియా విద్యార్థుల ప్రదర్శనలు

హైదరాబాదు, జూలై 15

జీతాల పెంపకానికి వ్యతిరేకంగా నేడు సమ్మె ప్రారంభించిన ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులు హైదరాబాదు నగరంలో పెద్ద ఊరేగింపు జరిపారు

విద్యార్థుల ఊరేగింపుతో స్థానిక ఇంజనీరింగు కళాశాలవద్దకు వెళ్లినప్పుడు లోనికి ప్రవేశించనివ్వనందుకు నిరసనగా కళాశాల కిటికీల అద్దాలు పగులగొట్టారనీ, విద్యుచ్ఛక్తితో పనిచేసే గడియారాన్ని చితకగొట్టారనీ అధికారులు ఆరోపిస్తున్నారు

మరో రోడ్డురవాణా బస్సును కొద్దిగా నష్టపరచారనికూడ అధికారులు అంటున్నారు

విద్యార్థుల సమ్మెపై ఉస్మానియా రిజిష్ట్రార్ ప్రకటన

హైదరాబాద్, జూలై 16

జీతాలు పెంచినందుకు నిరసనగా ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులు సాగిస్తున్న సమ్మెపై విశ్వవిద్యాలయ రిజిష్ట్రారు యీ దిగువ ప్రకటన చేశారు:

"విద్యార్థులలో కొందరు కావాలని హింసాకృత్యాలకుదిగుతున్నారనీ, విశ్వవిద్యాలయ ఆస్తినిధ్వంసం చేస్తున్నారని విశ్వవిద్యాలయాధికారుల దృష్టికి వచ్చింది తప్పుడు ప్రచారం జరుగుతున్నప్పటికీ, కొందరు స్వార్థంతో కవ్వింపు చర్యలు జరుపుతున్నప్పటికీ అధికారులు చాలా నిబ్బరం చూపుతున్నారు ఇలాంటిచర్యలవల్ల అవాంఛనీయమైన ఫలితాలు కలుగకుండా వుండాలంటే యీ చర్యలను ప్రోత్సహించేవారు వాటిని మాన్పించాలి

"విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు లేని సమయంలో యీ అల్లరిచేష్టలు జరగడం మరీ విచారకరం ఆయన లేకుండా విధానానికి సంబంధించిన నిర్ణయాలు జరగవు

"అందుచేత విద్యార్థులలో స్థిమితంగా ఆలోచించగలవారు యీ దుశ్చర్యలు జరగకుండా తమ పలుకుబడిని ఉపయోగించమని విజ్ఞప్తిచేస్తున్నాను హింసతో కూడిన ఏ ఆందోళనలోనైనా నాయకులే బాధ్యతవహించవలసి వస్తుంది. అందుకు వారు ఇబ్బందుల పాలు కావలసివస్తుంది."

సచివాలయ భవనాలు పాత నిర్ణయానికే ప్రభుత్వ ధృవీకరణ

హైదరాబాద్, జూలై 16

బేగంపేటలో ప్రభుత్వ సచివాలయ భవనాలను నిర్మించాలన్న తన పాత నిర్ణయానికే కట్టుబడి వుండాలని ప్రదేశ్ మంత్రి మండలి నిన్న నిశ్చయించింది

మంత్రివర్గ సమావేశానంతరం విలేకరులతో ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం పి పాయ్ మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా చెలరేగిన ప్రజాందోళన ఫలితంగా ఏర్పడిన పరిస్థితిని మంత్రివర్గం సమీక్షించిందనీ, కాని తన ప్రతిపాదనను మార్చుకొనరాదనే మంత్రివర్గం నిశ్చయించిందనీ చెప్పారు బేగంపేటను ఎంచుకొనడానికి కారణమేమిటో వివరిస్తూ ప్రభుత్వం త్వరలోనే ఒక ప్రకటన చేయగలదన్నారు (పి టి)

ప్రధాని నెహ్రూకు సోషలిస్టుల పోటీ

హైదరాబాద్, జూలై 15

రాబోవు సాధారణ ఎన్నికలలో అలహాబాద్‌లోని ఫూల్‌పూర్ నియోజకవర్గంలో ప్రధాని నెహ్రూతో సోషలిస్టుపార్టీ తరఫున శ్రీ రజనీకాంత వర్మ పోటీ వుంటారని సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ రాజనారాయణ్ నేడిక్కడ విలేకరులతో చెప్పారు ప్రధాని నెహ్రూ క్రిందటిసారి ఎన్నికలో అదేనియోజకవర్గంనుండిఎన్నికైనారు

కృష్ణానది వరద పెరుగుదల: పల్లపు గ్రామాల ముంపు

ఐనా ఆందోళనపడవలసినఅవసరంలేదని పి. డబ్ల్యు. డి. అధికారి ప్రకటన

వరదబాధితులను మెరక ప్రాంతాలకు తరలించడంకోసం ఏర్పాట్లు

విజయవాడ, జూలై 16

కృష్ణ వరద గంట గంటకూ పెరుగుతోంది ఈ రోజు ఉదయం ఆరుగంటలకు 17 4 అడుగులు ఉన్న దల్లా మధ్యాహ్నం 8 గంటలకు ఆనకట్టవద్ద 17 9 అడుగుల నీరు ప్రవహిస్తోంది ఇంకా రెండు అడుగులు పెరగవచ్చునని పి డబ్ల్యు డి అధికారులు చెబుతున్నారు

కృష్ణలంకలో పల్లపుప్రాంతాలు జలమయమయ్యాయి పల్లపు వీధులలో పడవలద్వారా ప్రయాణంచేస్తున్నారు అనేక యిండ్లలో రెండడుగుల వరకు నీరు ఉంది నీటిలోఉన్న ఇండ్లనుండి ప్రజలను మెరక ప్రాంతాలకు తరలిస్తున్నారు ఇప్పటికేవాడే రెండువందల మందిని గవర్నరుపేటలోని మునిసిపల్ హైస్కూలుకు తరలించారు కొందరు ఏటి కట్ట మీదనే తాత్కాలికంగా పాకలు, పందిళ్ళు, గుడారాలు వేసుకొని ఉంటున్నారు.

పల్లపు ప్రాంతాలలో ఉన్న వారిని తరలించటానికి లారీలు, ట్రాక్టర్లు పి డబ్ల్యు డి శాఖవారు, మునిసిపాలిటీ వారు సరఫరా చేస్తున్నారు

ఈ రోజు ఉదయం కృష్ణాసెంట్రల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ కె వి సుబ్బారావుగారు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, వరద పెరిగే సూచనలు ఉన్నాయని తెలియజేశారు అయితే ఇందువలన భయపడవలసిన అవసరంలేదనీ, రెండు వైపులు బలంగా ఉన్నాయనీ, ఇంకా నాలుగు అడుగులవచ్చినా తట్టుకోగలమనీ చెప్పారు ఇంతవరకు 1908 వ సంవత్సరంలో వచ్చిన వరదే పెద్దదన్నారు అప్పుడు 23 5 అడుగులు వచ్చింది తరువాత 1949 లో నూ, అంతకుముందు రెండుసార్లు 21 10 అడుగులు వచ్చిందనీ, 1956 లో 19 10 అడుగులు వరద వచ్చిందనీ తెలియజేశారు

గుంటూరు జిల్లాలోని సీతానగరం నుండి వైకుంఠపురం వరకు, సుమారు 14 మైళ్ళు కొత్తగా కట్టవేశారనీ, కొత్త అవటం వలన కొంత ఊట దిగుతోందని చెప్పారు సీతానగరానికి పది మైళ్ళు ఎగువనవున్న హరిశ్చంద్రపురం గ్రామాన్ని వరద చుట్టివున్నదనీ తెలియజేశారు ఇబ్రహీంపట్టణం నుండి హైదరాబాద్ వైపుకు పోయే రోడ్డు సుమారు ఐదు మైళ్ళు నీటిలో మునిగిపోవటంతో రాకపోకలు ఆగిపోయాయి రోడ్డుపైన మూడు, నాలుగు అడుగుల నీరు వుంది

విజయవాడనుండి హైదరాబాద్ పోయే బస్సులు ఇబ్రహీంపట్నందగ్గర ఆగిపోతున్నాయి అచ్చటనుండి యాతకొండ వరకు ప్రయాణీకులు పోవటానికి పి డబ్ల్యు డి శాఖవారు లాంచీలు, పడవలు ఏర్పాటుచేశారు.

కృష్ణఒడ్డున ఉన్న ఇబ్రహీంపట్నం జూపూడి, కిలేశపురం, కేతనకొండ, మూలపాడు, దాములూరు, మున్నలూరు, కొటికలపూడి, కొత్తపేట మొదలైన గ్రామాలు పూర్తిగా నీట మునిగిఉన్నాయి ఇబ్రహీంపట్నంలో ఇండ్లలో మూడు అడుగుల నీరున్నది

ఈ గ్రామాల్లోని వారిని మెరక ప్రాంతాల్లోకితరలించటానికిలాంచీలు, పడవలు ఏర్పాటు చేశారు

కాని వీరికి ఆహార సౌకర్యాలు కల్పించటంలేదు భోజనానికి ఏర్పాట్లు ఏమీ చేయటలేదు రోడ్లపైన నివసిస్తున్నారు వర్షం వచ్చినట్లయితే వీరి బాధ చెప్పటానికి వీలుకాదు

గ్రామాలు మునిగి, పంటలు పోవటమే కాకుండా, హైదరాబాద్ రోడ్డుకూడా మునిగిపోవటంతో అనేక ఇబ్బందులు పడవలసివస్తోంది ఈ బాధను నివారించటానికి ఇబ్రహీంపట్నంనుండి పరిటాలవరకు పది అడుగుల ఎత్తున ఏటికట్టను నిర్మించినట్లయితే ఈ బాధ తొలగుతుంది అందుకు పి డబ్ల్యు డి శాఖ పూనుకోవాలి

ఆనకట్టకు దిగువన ఉన్న లంక గ్రామాలు [illegible], ఆవలవారిపాలెం, పోతర్లంక, జాక్వలపాలెం, ఆముదార్లంక, కిష్కింధపాలెం, తడికలపూడి, తిప్పలకట్ట, చింతపాటు, పెదలంక, పెసర్లంక గ్రామాలు కూడా వరదకు గురి అయ్యాయి

కొత్తగా విద్యుచ్ఛక్తి రావటంతో తొలకరి [illegible] జొన్న, కూరగాయల తోటలు ముందుగా వేశారు అవన్నీ నీట మునిగిపోయాయి

ఈ రోజు ఉదయం పత్రికా విలేకరులతో కలసి, కృష్ణా సెంట్రల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ సుబ్బారావుగారు, ప్రజాసంబంధాలశాఖ జిల్లా ఆఫీసరు శ్రీ భాస్కరరావుగార్లు, కృష్ణలంక, ఇబ్రహీంపట్నంలలో వరదలో మునిగిన ప్రాంతాలను చూచివచ్చారు

జిల్లా కలెక్టరు శ్రీ రాం కె తేపా గారు కూడా నేటిఉదయం వరద ముంపు ప్రాంతాలను చూచివచ్చారు. (పి టి)

గడ్డం పెంచుతారట

కోర్కెల సాధనకై ఐ యన్ టి యు సి వారి వింత ఉద్యమం

కోయంబత్తూరు, జూలై 15

దక్షిణభారత తోటల సిబ్బంది యూనియన్‌వారు, తమ కోర్కెలు సాధించుకొనేందుకు, ఓ క్రొత్త ఉద్యమం తలపెట్టారు

తోటలయజమానులు, తమ కరువుభత్యం పెంచేవరకు, తమ సభ్యులు గడ్డం తీయించుకోకూడదని ఐ యన్ టి యు సి కి చెందిన ఈ యూనియన్ నిర్ణయించింది

యూనియన్‌తో సంప్రతించి సమస్యను పరిష్కరించుకొనడానికి, యూనియన్, యజమానులకు 15 రోజుల వ్యవధి యిచ్చింది

సమస్య పరిష్కారం మయ్యేవరకు యూనియన్ సభ్యులు మధ్యాహ్న భోజనంకూడా మానివేయాలని నిర్ణయించింది

అయూబ్ ప్రకటనలు అర్థరహితం

* * *

భారత రక్షణశాఖా మంత్రి శ్రీ కృష్ణమీనన్ ఖండన

న్యూఢిల్లీ, జూలై 15

భారతదేశం తన రక్షణ బలాల్లో 85 శాతం పాక్ సరిహద్దులలో కేంద్రీకరించిందని, పాడిందే పాటగా పాకిస్తాన్ చేసేవాదన అర్థరహితమని భారతరక్షణ శాఖామంత్రి శ్రీ కృష్ణమీనన్ నేడు ఖండించారు అమెరికా నుండి 600 టాంకులను కొన్నదని అయూబ్‌ఖాన్ చేసిన ఆరోపణకూడా అర్థరహితమని ఆయన అన్నారు

అయూబ్-కెన్నడీ సంయుక్త ప్రకటన గురించి, పాక్ అధ్యక్షుడు వివిధ సమయాలలో చేసిన ప్రకటనల గురించి శ్రీ కృష్ణమీనన్ వ్యాఖ్యానిస్తూ, పాక్-అమెరికా సైనిక ఒడంబడికను స్మృతపరచుకున్నంతమాత్రాన భారతదేశ విదేశాంగ విధానం మీద దానికి ఎటువంటి ప్రభావమూ వుండదన్నారు "విదేశాంగ విధానం, సైనిక ఒడంబడికలమీద ఆధారపడిందికాదు సైనికంగా ఒకరి చేతికింద ఉండే విధానం కాదు భారతదేశానికి ఉచితంగా గనీయే సైనిక సామగ్రి లభించుతూందన్న మాట పూర్తిగా అబద్ధం భారతదేశానికి వచ్చిన ప్రతిసైనిక సామగ్రి కొనగా వచ్చినదే తప్ప ఉచితంగా వచ్చినది కాదు మేము అమెరికానుండి 600 టాంకులను కొన్నామని అయూబ్ ఖాన్ చేసే ఆరోపణకూడ అర్థరహితమైనదే"నని శ్రీ కృష్ణమీనన్ అన్నారు

కొంతమంది పత్రికా విలేకరులు, షరతులంలేకుండాయిచ్చే సైనిక సహాయాన్ని భారతదేశం తీసుకుంటుందా అని అడిగారు దానికి శ్రీ మీనన్ "అసలు సైనిక సహాయాన్ని స్వీకరించడం భారతదేశ విదేశాంగ విధానానికి సరిపడని సంగతి"న్నారు ఈ విధానం మారే అవకాశం ఏమీ లేదని ఆయన అన్నారు ఇంకా ఇలా అన్నారు

"అమెరికా అధ్యక్షుడు భారతదేశానికి సైనిక సహాయం ఇస్తానని అనేక

(మిగతా 4 వ పేజీలో)

శాంతి, స్నేహాలతో మెలగడం మా లక్ష్యం

* * *

అఖండ స్వాగతంతో గౌరవించిన బ్రిటిష్ ప్రజకు గగారిన్ వీడ్కోలు సందేశం

లండన్, జూలై 15

బ్రిటిష్ ప్రజలను మంత్రముగ్ధులనుచేస్తూ ఐదురోజుల పాటు చేసిన తన పర్యటనను ముగించుకొని ప్రప్రథమ రోదసీ యాత్రికుడు, సోవియట్ పౌరుడు, మేజర్ యూరీ గగారిన్ నేడు లండన్‌నుండి మాస్కోకు వెళ్ళారు

తన వీడ్కోలు సందేశంలో శ్రీ గగారిన్ ఇలా అన్నారు

"నా పర్యటనలో మీ ప్రజలనుండి, రాణి, ఎడింబరో ప్రభువు, ప్రధాని మాక్మిలన్ ల నుండి నేనుపొందిన స్వాగతాన్ని-అనుభవాలను జ్ఞాపకచిహ్నంగా మా దేశానికి తీసుకెళుతున్నాను

మానవుని విజ్ఞానానికి అసంఖ్యాకమైన అవకాశాలున్నాయనడంలోమాకు నమ్మకమున్నది. శాస్త్ర విజ్ఞానం, అనుభవాల ద్వారా సాధించిన విజయాలను పూర్తిగాశాంతియుత కార్యాలకు వినియోగించాలని కోరుతుంటాము ఆ విధంగా మానవులందరి జీవితాలు ఆనందమయం కావాలని కోరుతుంటాము

ఈ లక్ష్యం నెరవేరడానికి ప్రపంచంలో సుస్థిరశాంతి తప్పనిసరిగా అవసరం

బ్రిటిషుప్రజలతోను, అలాగే ప్రపంచ ప్రజలందరితోను శాంతి, స్నేహాలతో జీవించాలని సోవియట్ ప్రజలు కోరుతున్నారు మన ఉభయదేశాల ప్రజలు మరింత సన్నిహితంకావడానికి నేను ఇక్కడ గడిపినకాలం కొంతవరకైనా తోడ్పడుతుందని నేను నమ్ముతున్నాను ఒకరినొకరు అర్థంచేసుకొనేందుకు నా రాక కొద్దిగానైనా సహాయపడిందనే విశ్వసిస్తున్నాను"

విమానాశ్రయానికి గగారిన్ బయలుదేరినతరువాత మార్గమధ్యంలో ప్రజలు ఆయన్ను అనేక చోట్ల నిలుపుదల చేశారు అందువలన విమానాశ్రయానికి చాల ఆలస్యంగా చేరుకొన్నారు

దేశంలో వరదల పరిస్థితిని మొత్తంగా పునఃపరిశీలించాలి

కేంద్రప్రభుత్వానికి భారత కమ్యూనిస్టుపార్టీ సూచన: వరద బాధితుల సహాయకార్యక్రమాల్లో ఐక్యంగా కృషిచేయాలని విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి)

న్యూఢిల్లీ, జూలై 14

దేశంలో మాటిమాటికి వరదల ప్రమాదం సంభవించుతున్న దృష్ట్యా వరదల మొత్తం పరిస్థితిని భారత ప్రభుత్వం పునఃపరిశీలించాలనీ, వరదల నిరోధానికి అతి ఖచ్చితమైన చర్యలను తీసుకోవాలనీ భారత కమ్యూనిస్టుపార్టీ నేడు సూచించింది

వరద పరిస్థితిపై భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శివర్గం తన ప్రకటనలో ఇలా తెలియజేసింది

"వరదల సమస్య శాస్త్రీయ విజ్ఞానం, ఇంజనీరింగ్ పద్ధతులు కల్గించిన అన్ని అవకాశాలను ఉపయోగించుకొని పరిష్కరించవలసిన సమస్యగా తయారయింది

ఇటీవల కేరళ, ఒరిస్సా, మద్రాసు, మైసూరు రాష్ట్రాలలో అతివిపరీతంగా వచ్చిన వరదలపట్ల కమ్యూనిస్టు పార్టీ తన ఆందోళనను వ్యక్తంచేస్తూంది వరద బాధితుల సహాయార్థం ధనాలు చేసేనిధులకు ప్రజలు విరివిగా సహాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నది

ఈ వరదలవలన చాలాబీభత్సం సంభవించింది ఆస్తికి, ప్రాణానికి అపార నష్టం వాటిల్లింది కేరళనుండి హృదయవిదారకరమైనవార్తలు విన్నామోలేదో మళ్ళీ ఇప్పుడు పూనానుండి అటువంటి దారుణమైన వరదప్రమాద వార్తలు వింటున్నాము.

వరదలలో ప్రాణాలు పోగొట్టుకున్నవారి కుటుంబాలకు మా పార్టీ తరఫున సానుభూతిని అందచేస్తున్నాము ఈ వరద ప్రమాదాలకు, నష్టాలకు మా పార్టీ అందరితోపాటు చాలా ఆందోళన చెందుతూంది

ఈ విధంగా దేశంలో మాటిమాటికి వరదలు రావడం, నివారించడానికి వీలైనసందర్భాలలో కూడా ఇవి తప్పక పోవడంచూస్తే మొత్తం వరదల పరిస్థితి నంతను భారత ప్రభుత్వం పునఃపరిశీలించవలసిన అవసరం ఏర్పడుతూ దనీ, వరద నివారణకు ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలనీ మా పార్టీ అభిప్రాయపడుతూంది.

వరదబాధితులకు సహాయం చేయడంలో, వారికి పునరావాసం కల్గించడంలో అన్ని వనరులను సమీకరించవలసిన అవసరంఉంది ఈ విషయంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలమీద సహజంగా గురుతరబాధ్యతఉంది అందుచేత ఆయా రాష్ట్రప్రభుత్వాలు, ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం, పూర్తి సహాయాన్ని అందజేయాలి

అదే సమయంలో దేశ ప్రజలందరూ వరద బాధితుల సహాయ నిధులకు విరివిగా విరాళాలివ్వ వలసిందిగా కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి చేస్తున్నది

వరద బాధితులకు సహాయం చేసే ఈ మహత్తర కృషిలో అధికారుల, అనధికారుల సమన్వయం ఎంతో అవసరం ఆ విధంగా చేసినప్పుడే ఎక్కువ ఫలితాలు చేకూరుతాయి వరద దెబ్బకు గురై పలుబాధలు పడుతున్న లక్షలాది ప్రజలకు సాధ్యమైనంత ఎక్కువసహాయం చేయ వీలవుతుంది

వరదబాధితుల సహాయ కార్యక్రమంలో అందరూ ఐక్యంగా కలిసి పని చేయాలి సహాయ కార్యక్రమాలను సమన్వయపరచాలి"

కాశీలో 841 మున్సిపల్ కార్మికుల అరెస్టు

* * *

చంటిపిల్ల తల్లులతోసహా అందరినీ జైళ్లకు తరలింపు: త్వరలోనే కోర్టు విచారణ

వారణాసి, జూలై 15

చంటిపిల్ల తల్లులతో సహా 841 మంది వారణాసి నగర మున్సిపల్ కార్మికులను నేడుదయం ప్రభుత్వ పోలీసులు అరెస్టు చేసి సెంట్రల్, జిల్లా జైళ్ళకు పంపించారు

144 వ సెక్షన్ ధిక్కరించారనే నేరంపై వీరిని అరెస్టుచేశారు. వీరిపై కోర్టులో విచారణ జూలై 18 న ప్రారంభమవుతుంది ఇందుకై ఒక న్యాయశాఖాద్యోగి అయిన మేజిస్ట్రేటు ఒక ప్రత్యేక గౌరవ న్యాయాధిపతిని నియమించారు

వారణాసినగరంలో ఉద్రిక్త వాతావరణం లేదని జిల్లామేజిస్ట్రేటు పి టి బి విలేఖరితో అన్నారట

వారణాసిలో కొన్నిరోజులుగా సమ్మె జరుగుతున్న విషయం పాఠకులకు విదితమే సమ్మెకు పిలుపునిచ్చిన నగర మహాపాలిక కదంచారి సంఘ కార్యదర్శి శ్రీ ఉమాశంకర్ దూబే, నగర హిందూ మహాసభ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ లాల్జీ జైస్వాల్‌ను కూడా పోలీసులు అరెస్టు చేశారు

సమ్మెదారులు 144 వ సెక్షన్‌ను ధిక్కరించి ఊరేగింపుచేసినందుకై పోలీసులు వారందరినీ అరెస్టు చేశారు

బీహార్‌లో కలరా! 82 మంది మృతి

పాట్నా, జూలై 15

బీహారు రాష్ట్రంలో కలరా, రక్తవిరేచనాల వల్ల ఇప్పటికి 82 మంది మరణించారని ప్రభుత్వానికి అధికార్లు పంపిన నివేదికలనుబట్టి తెలుస్తున్నది

గయ, పాట్నా మొదలగుప్రాంతాలలో కలరా ఉధృతంగా వున్నది

ప్లవనామ సంవత్సర
ఆషాఢ శుద్ధ చవితి వ 10-37
పుబ్బ రాత్రి 2-1

విశాలాంధ్ర

సోమవారం 17-7-61

ఉస్మానియాలో విద్యార్థుల సమ్మె

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జీతాలు హెచ్చించినందుకు అసమ్మతి తెలియబరుస్తూ ఈ నెల 11 వ తేదిన ప్రారంభమైన విద్యార్థుల సమ్మె, అధికారుల పునరాలోచనకు ప్రశాంత పరిస్థితు లేర్పర్చడంకోసం 13-14 తేదీల్లో తాత్కాలికంగా ఆగినా, 15 వ తేదీ నుంచి మళ్ళి ఉధృతమయినట్టువార్తలు వస్తున్నాయి

మొదట్లో 10 వేలమంది విద్యార్థులుసమ్మెలో పాల్గొంటే, ఇప్పుడు 15 వేలమంది సమ్మె చేస్తున్నట్టు తెలుస్తోంది. అలాగే మొదట సమ్మెలో పాల్గొనని స్త్రీల కళాశాలలకు, వైద్య కళాశాలలకు ఇప్పుడు సమ్మె విస్తరించినట్టు వింటున్నాం

ఇంతమంది విద్యార్థులు, ఇన్నాళ్ళు సమ్మెచేయవలసిరావడం ఆంధ్రదేశానికంతకీ ఆందోళనకరంగావున్నా, ఉస్మానియా విశ్వవిద్యాలయాధికారుల ఆలోచనలో మాత్రం యినుమంత కూడా మార్పువున్నట్టు కనపడదు తాము పట్టిన కుందేలుకు మూడేకాళ్ళని మొండితనం ప్రదర్శించడం తప్పితే వారు, విద్యార్థుల కోర్కెల్లోని సామంజస్యాన్ని సానుభూతిగా పరిశీలించడంలేదు వాటిని పరిష్కరించడానికనువయిన మార్గాలూ అన్వేషించటంలేదు

1958 నాటికీ – నేటికీ జీతాలు రెట్టింపుపెరిగాయి ఉదాహరణకు డుల్ యల్ బి (ప్రీ) తరగతికి 1958 లో 30 రూపాయల జీతముంటే, 1959 లో 45 రూపాయలకు పెంచి, ఈ యేడు 60 రూపాయలు చేశారు బి ఏ విద్యార్థులకు 1958 లో రు 27 ల జీతమైతే ఈ యేడు 45 రూపాయలు చేశారు ఇలాగే ఇతర డిగ్రీ కోర్సుల్లో కూడా జీతాలుపెంచారు

ఇందువల్ల పేదవారు, మధ్యతరగతివారూ ఉన్నతవిద్య నభ్యసించడం ఎంత దుస్సరమవుతుందో, రాబడి పెరగకపోగా, జీవనవ్యయమూ, పన్నుల భారమూ విపరీతంగా పెరిగిపోయిన ఈరోజుల్లో, సామాన్యుల కిది ఎంత దుర్భరమో వేరే చెప్పనక్కరలేదు

విశ్వవిద్యాలయానికి ఖర్చుకు తగ్గ రాబడిలేదనీ, లక్షరూపాయల లోటు బడ్జెటును భర్తీచేయడం కోసం జీతాలు పెంచకతప్పదనీ ఇదివరకటి జీతాలు ఇతర విశ్వవిద్యాలయాల కన్నా తక్కువవటం వల్ల ఇప్పుడు తోటివాటితో పోటిగా తామూ జీతాలు పెంచుతున్నామనీ విశ్వవిద్యాలయాధికారులు చేస్తున్న వాదన సమర్థనీయం కాజాలదు

ఖర్చుకుతగ్గ రాబడి లేకపోతే, ధనార్జనకోసం అన్యమార్గాలన్వేషించాలిగాని, విద్యార్థులపై భారం మోపడంమాత్రం అనుచితం అందులో ఆర్థికంగానూ, తదితరంగానూ వెనకబడివున్న తెలంగాణా వంటి ప్రాంతాల్లో ఇలా జీతాలు పెంచడం మరీ అక్రమం ఇందువల్ల ఉన్నతవిద్యాభ్యాసానికి కలిగే నష్టం అపారం

అభివృద్ధి కార్యక్రమాల కోసం అదనంగా అందుతున్న కోట్లాది డబ్బులోనుంచి ఒక లక్షరూపాయలు విశ్వవిద్యాలయానికి కేటాయించలేక, ఆ భారాన్నివిద్యార్థులపైనేమోపాలని చూడటాన్ని విజ్ఞలోకం హర్షించజాలదు అంతేకాదు ఇప్పుడు జరుగుతున్న ఖర్చులోదుబారానూ, అనవసర ఖర్చునూ ఆపినా ఒక లక్ష రూపాయలను పొదుపు చేయటం అసాధ్యమేమీ కాదు ఇతర విశ్వవిద్యాలయాలలో మంచి పద్ధతులేవైనావుంటే వాటిని అనుకరించవలసిందిపోయి, ఉస్మానియా అధికారులు, విద్యార్థుల మీద అదనపు భారం మోపే జీతాల హెచ్చింపును వరించడం అసమంజసం

అప్పు డిప్పుడే తెలంగాణాలో ఉన్నత విద్యాభ్యాసం అధికమవుతోంది. దానికి దోహదమివ్వటం, ప్రోత్సహించటం విశ్వవిద్యాలయాల ధర్మం అదివదలి, ఏ యేటి కా యేడు జీతాలు పెంచుతూ, పేదవారికీ, మధ్యతరగతివారికీ విద్యాభ్యాసాన్నిదుర్లభం చేయడం ఏవిధంగా చూచినా ఖండించదగినదే

విద్యాభిలాషతో ఈ అక్రమాన్ని ఎదిరించడంకోసం కంకణం కట్టుకున్న విద్యార్థుల కోర్కెల నంగీకరించవలసిందిపోయి, ఉస్మానియా అధికారులు ససేమిరాఅని మొండికేయడం, విజ్ఞాన నిలయాలైనకళాశాలల ముందు విచ్చుకత్తులతో సాయుధ పోలీసులను కాపలా పెట్టుకోవటం క్షమించరానిది

తెలంగాణా ప్రత్యేకపరిస్థితులనూ,అక్కడివిద్యార్థులలో పెల్లుబుకుతున్నఉన్నతవిద్యాభిలాషనూ ఇప్పటికైనా ఉస్మానియా విశ్వవిద్యాలయాధికారులు సానుభూతితోపరిశీలించి, జీతాలు తగ్గించాలనికోరుతున్నాం న్యాయమైన కోర్కెలకోసం ధైర్యంగానూ, ఐకమత్యంగానూ, శాంతియుతంగానూ సమ్మె సాగిస్తున్న ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థుల్ని అభినందిస్తున్నాం వారి కోర్కెలకు, పోరాటానికి యావదాంధ్రదేశమూ సానుభూతి సహకారాల నందజేయువలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం

రాజధాని రచ్చబండ

రాజధాని నగరంలో సెక్రటేరియట్ ను కొత్త స్థలానికి తరలించే విషయమై తర్జనభర్జనలు జోరుగా సాగుతున్నాయి

వాస్తవానికి ఒక సంవత్సరం పైగా ఈ రగడ సాగుతూనే వుంది. మొదట ఎక్కడో కొండలమీద-అంటే జూబిలీ హిల్సులో పెడతామన్నారు మళ్ళీ ఎందుకో బేగంపేటకు మార్చారు జూబిలీ హిల్సులో పెట్టడానికి ఎన్ని అభ్యంతరాలు వున్నాయో, ఆ అభ్యంతరాలన్నీ బేగంపేటకు కూడా సుమారుగా వర్తిస్తాయి అయినాబేగంపేటలో పెట్టాలని నిర్ణయించారు. ఏమిటో ఈ రహస్యం మరి

ఇపుడున్న సెక్రటేరియట్, లక్షణంగా సికింద్రాబాద్, హైద్రాబాద్ నగరాల కూడలిలో వుంది రైల్వే స్టేషన్ కు దగ్గరగా, ఇతరచోట్ల నుంచి వచ్చేవారికి అందుబాటులో వుంది అయితే, స్థలం చాలటంలేదు ప్రణాళికలతో పాటు పని పెరిగింది

ఇపుడున్న సెక్రటేరియట్ ప్రక్కనే కావలసినంత ఖాళీస్థలంఉంది ఆఖాళీస్థలం ప్రక్కనే మత్స్యశాఖవారి కార్యాలయం, రెండు స్వంత భవనాలు (అందులో ఒకటి ఒక మంత్రిగారిది) వున్నాయి కాబట్టి అపక్కనే నూతన భవనాలు నిర్మిస్తేసరిపోతుంది ఈ స్థలం ఏదయినా తగాదాల్లో వున్నట్లయితే, ప్రభుత్వం పరిష్కరించటానికి వీలులేని తగవు అంటే ఎవరూ నమ్మజాలరు అయినా ఎందుకో మన మంత్రులకు ఈ సలహా రుచించటంలేదు.

ఇంతకన్నా అనువయినస్థలం మరొకటి వుంది అదే ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ ఎగ్జిబిషన్ గ్రౌండ్సు కెదురుగా రోడ్డుకవతల అటు నాంపల్లి స్టేషన నుండి ఇటు మొజంజాహీ మార్కెట్ వరకూ సుమారు నాలుగు ఫర్లాంగుల పొడుగున విశాలమైన స్థలమున్నది ఆ స్థలమూ, అందులోని బిల్డింగులూ, అన్నీ ప్రభుత్వానివే ప్రస్తుతం అక్కడ కొన్ని ప్రభుత్వ కార్యాలయాలు, కొన్ని ప్రైవేటు వ్యక్తుల వ్యాపార సంస్థలు వున్నాయి దమ్మిడీ పెట్టుబడి లేకుండా ఇవన్నీ స్వాధీనం చేసుకొని భవనాలు నిర్మించుకోవచ్చు ఇంతకన్నా అనువైన స్థలం మరొకటి వుండబోదు కాని అదీ వారి తలకెక్కలేదు

ఇక నాటి నవాబు, నేటి నైజాం నివసించే "కింగ్ కోఠీ"లో సెక్రటేరియట్ పెట్టమని మరో సలహావచ్చింది ఇదీ ఉత్తమమైన ప్రతిపాదనే

ఇన్ని అనువైన అంగీకార యోగ్యమైన స్థలాలన్నీ వదలివేసి ఎక్కడో బేగంపేటలో సెక్రటేరియట్ నిర్మాణానికి పూనుకోవటంలో ఇటీవల అక్కడభూములు కొనుక్కొన్న పెక్కుమంది ఆఫీసర్ల స్వార్థాలు, అక్కడ భూములున్న మంత్రుల స్వార్థాలు, మంత్రులపైనా, ఆఫీసర్లపైనా ఒత్తిడి కలిగిన భూస్వాముల స్వార్థాలూ ఎన్నో ఇమిడి వున్నాయి

"మేము హుసేన్ సాగర్ కు అడ్డంగా వంతెన కడుతున్నాం సికింద్రాబాద్ నుంచి రోడ్డువేస్తున్నాం దూరం దగ్గర చేస్తున్నాం" అని ప్రభుత్వం చెప్పే మాటలు, చేసేవాదనలు చూస్తే, బేగంపేటలో సెక్రటేరియట్ కట్టినప్పుడు చాలదూరం అవుతుందన్న విషయాన్ని పరోక్షంగా అంగీకరిస్తున్నట్లేగదా !

సెక్రటేరియట్ కు రోజూ వెళ్ళేవారు అక్కడ పనిచేసే ఉద్యోగులు వారిపత్రికలవాళ్ళతో మాట్లాడకూడదని నోర్లు నొక్కకారు గాని, లేకపోతే వారందరూ ఎంత తీవ్రంగా ప్రతిఘటించేవారో అర్థమయ్యేది ఇప్పటికే మైళ్ళదూరాన్నుంచి వచ్చేవారు, యిపుడు యింకో మైలున్నర దూరం పోవాల్సి వస్తుంది ఇపుడు తొమ్మిదింటికి ఇంటివద్ద బయలుదేరేవారు, రేపటినుంచి ఇంకో పావుగంట ముందు బయలు దేరాల్సివుంటుంది

బయటి వూళ్ళనుంచి వచ్చి మంత్రులకు, అధికారులకు మహాజర్లు పెట్టుకోటానికీ, తదితర పనులకూ వచ్చే వారుకూడా సెక్రటేరియట్ కు వెళ్ళాల్సివుంటుంది ఏ గుంటూరు నుంచో అనంతపురం నుంచో, వచ్చేవాళ్ళు ఊళ్లోకివచ్చిన తర్వాత ఇంకో మైలు దూరం వెళ్ళటం, ఇంకో బేడడబ్బులు ఖర్చుచేయటం పెద్దకష్టమేమీ కాదని వాదించవచ్చు

పనిచేయించుకోవటానికివచ్చే వారు ఏదో ఒకసారి సెక్రటేరియట్ లో ఎవరినో ఒకరినిచూచి వెళ్ళిపోవటమైతే 'సరిలే' అనుకోవచ్చు దానిచుట్టూ ఎన్నిసార్లు ప్రదక్షిణ చేయాలో, ఎంత మందిచుట్టూతిరగాలో, ఒక టేబుల్ నుంచి మరొక టేబుల్ కు వెళ్ళేవరకూ ఆ ఫైలు వెనకాలే ఎలా తిరుగుతుండాలో, ఇన్నిసార్లు వెళ్ళటానికి, రావటానికి ఎంత ఖర్చు, ఎంత శ్రమయవుతాయో అలా వచ్చేవాళ్ళకే తెలుస్తాయి

ఇంతమందికి ఇబ్బంది కలిగించబోతున్నా కూడా, తా పట్టిన కుందేటికి మూడే కాళ్లని ప్రభుత్వం కూర్చుందంటే ఆశ్చర్యపడాల్సిన పనిలేదు ప్రజలంతా అడిగింది చేయకుండా ఉండటమే కాంగ్రెసుపాలకుల విధానం గొంగట్లో అన్నం తింటూ వెంట్రుకలు వచ్చాయనుకోవటమెందుకు ?

—సామాన్యుడు

ఆకు కూరల విలువ

వర్షాకాలం ఆరంభమైంది ఈ మధ్య ముసురుపట్టి ఎడ తెరిపిలేకుండా వానలు పడ్డాయి వ్యవసాయంపనులు ముమ్మరంగా సాగుతున్నాయి రైతుకు క్షణం తీరుబడిలేకుండా పోయింది కాదుమరి, సకాలంలో నాట్లువేస్తేగాని సంక్రాంతికి గోదాములు నిండవు అప్పుడు గాని లక్ష్మి ప్రసన్నం కాదు అందుకోసం ఇప్పుడు మనం వానకు తడిసి, ఎండకు ఎండి, చెమటోడ్చి పనిచేస్తాం ఐతే ధనార్జన పైనేకాక దేహారోగ్యంపైనకూడ మనం శ్రద్ధ వహించాల్సి వుంటుంది కాలూ, చెయ్యి సరిగా వుండి, రోగం రొష్టు లేకుండా ఆరోగ్యంగా తిరుగుతున్నవాడే మనం ఏపనైనా చేయగల్గుతాము మనం తూలపడితే, మన వ్యవసాయం తూలపడుతుంది మన సంపాదనకూడా తూలపడుతుంది అందువల్ల మనం ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

ఆరోగ్యం బాగా వుండాలంటే తినే ఆహారంలో పుష్టికరమైన పదార్థాలను ఎంచుకు తినాల అప్పుడే ఆరోగ్యం ఒడిదుడుకులు లేకుండా వుంటుంది మనం బియ్యం, గోధుమలు, జొన్న, చోళ్ళు, సజ్జ, రాగి మొదలైనవి ప్రధానంగా తింటాం వాటిలో కూరకాయలు కలుపుతాం ఐతే ఏ కూరగాయల్లో ఏ బలవర్థకమైన పదార్థాలు ఉంటాయి ఏ కూరగాయలు ఎక్కువగా తింటే ఆరోగ్యరక్షణకు ఉపయోగపడతాయి అన్న విషయాలు మనకు ఎక్కువగా తెలియవు తెలుసుకుంటానికి కూడా ప్రయత్నించం

ఏవో రెండు 'పొట్లకాయ, అనపకాయ, వంకాయ, బెండకాయ, బీరకాయ, దోసకాయ, చామలవిత్తనాలు దొడ్లోనో, పొలం గట్లమీనో, ఇంటి పెరడుల్లోనో, బావికాడో చల్లి, వాటికి కాసిన కాయలను తింటూవుంటాం ఆకుకూరల విషయంలో మనం శ్రద్ధ వహించం

భువనగిరి బ్లాకులో సర్వే ఫలితాలు

నిజం విచారిస్తే, ఆకుకూరల్లో ఇనుము, సున్నము ఖనిజలవణాలు, ఎ సి కె విటమిన్లు ఎక్కువగా వుంటాయి ఇవిఆరోగ్యరక్షణకుచాలా అవసరం. ఇటీవల ప్రజారోగ్యశాఖవారు నల్లగొండజిల్లాలోని భువనగిరి బ్లాకులో కేశారం, చందుపట్ల, చీమలకొండూరు, బొల్లేరు, తాయిగిరి, మోటకొండూరు, కూనూరు, చినకందుకూరు, అనాజిపురం, పెరుటూరు గ్రామాల్లో ప్రజలు తినే ఆహారపదార్థాలు వారి ఆరోగ్య పరిస్థితిని గూర్చి సర్వే చేశారు

అక్కడ ప్రజలు తినే ఆహారంలో విటమిన్ "బి" లేకపోవటంవల్ల నోటిపూత, పెదిమెలసందుల్లోనుంచి తెల్లటి నురుగురావడం, సున్నం తక్కువ కావడం వలన చిగుళ్ళసందుల్లో నుంచి నెత్తురు కారడం, కాలి పిక్కలు మెత్తగావుండి నొక్కితే బాధకల్గడం, నెత్తుకలో మాంసకృత్తులు లేకపోవడం విటమిన్ "ఏ" లోపించడంవల్ల కంటిచూపులు పొడిగా వుండడం ఎక్కువగా కనపించాయి ఈ పదార్థాలన్నీ ఆకు కూరల్లో ఎక్కువగా వుంటాయి అవి ఎంత ఎక్కువగా తింటే అంత మంచిది

కాని పైన సుదహరించిన గ్రామాల్లో ఒక్క గోంగూర తప్పితే మరే ఆకు కూర మచ్చుకైనా పండించరు చుట్టుపట్ల గ్రామాల్లో పరిస్థితి కూడాఅంతే కొన్నిగ్రామాల్లో కరివేప చెట్టుగాని, మునగ చెట్టుగాని పేరుకు కూడా కనిపించవు వీటిని పెంచడం కష్టమైన పనికాదు దీనికి పెట్టుబడికూడా అక్కర్లేదు ఈ ముసురులో యింటి పెరడులో ఒకే మొక్క నాటితే ఏడాది రెండేండ్లలో చెట్టయి కాపుకువస్తుంది అది చాలాఏళ్ళు కాపు యిస్తుంది మనకి మన పిల్లలకి, మన మనుమలకి కూడా కాపు అందుతుంది వీటిలో మునగకాయల్ని కాయగూరల్లోనూ, మాంసంలోనూ కలిపి వండుకోవచ్చు మునగ ఆకునుకూడా కూర వండుకోవచ్చు కరివేపాకు అన్ని కూరల్లోనూ వాడతారు మునగ కాయల్లోనూ, ఆకులలోనూ ఎ సి కె విటమిన్లు, ఇనుము ఎక్కువగా వుంటాయి.

ఆకు కూరల్లో విటమిన్లు

ఆకుకూరలలోవుండే విటమిన్లు, ఖనిజలవణాలు దేహపుష్టికి, ఆరోగ్యానికి చాలా అవసరం శరీరానికి బలాన్ని, తాహతును కలిగిస్తాయి రోగం రొష్టు రాకుండా ఆరోగ్యాన్ని రక్షిస్తాయి మలబద్ధం లేకుండా చేస్తాయి అలసటవల్ల ఆరోగ్యం చెడకుండా కాపాడతాయి శరీరానికి వన్నె చేకూర్చిపెడ్తాయి పిల్లలకు బొమికలకు, పండ్లకు బలాన్ని చేకూర్చిపెట్టి తొందరగా పెరిగేటట్టుచేస్తాయి ఈ విషయంలో ఆకుకూరలు పాలతో సమానం అందువల్ల ఆకుకూరలు, ఎక్కువగా పండించి, ఎక్కువగా తినాలి ఒక్క గోంగూర చాలదు ఇతర ఆకుకూరలు, అంటే తోటకూర, మెంతికూర, గంగబాయిలి (గల్జేరు) కలకూర, చామకూర, పులిచింతకూర, పాలకూర, చుక్కకూర, బచ్చలకూర, మునుకూర (ఆవకూర), ఉల్లికాడలు, కామంచికూర, కాబేజీ మొదలైనవి పండించుకోవాలి

వీటిని ఇంటి పెరడుల్లోనూ, పాఠశాలల ఆవరణల్లోనూ ఇతర ఖాళీస్థలాల్లోనూ పెంచుకోవచ్చు ఖర్చులేని వ్యవసాయం ఇది మీకు విత్తనాలు కావలిస్తే స్థానిక బి డి ఓ ను సంప్రదించండి అంతేగాక వీటిని ఏ భూముల్లో ఏ కాలంలో, ఎలా నాటాలి, ఏ విధంగా పెంచాలి, ఏ ఎరువులు వెయ్యాలి అన్న విషయాలనుగూర్చి మీరు ఆయనతో సంప్రదిస్తే, తన దగ్గర పనిచేసే వ్యవసాయ విస్తరణ శాఖాధికారిని పంపించి మీకు సలహా ఇప్పిస్తారు

ఇన్ని రోగాలు వుండేకూడా మనం పుష్టికరమైనఆహారముతినలేకపోతున్నామంటే గర్హనీయమైన విషయం పోనీ ఈ కూరలను పెంచడానికి డబ్బు పెట్టుబడి పెట్టాలంటే అదికూడా లేదు మనస్సు వుదుర్చుకుంటే మన్నాడు పెరట్లో ప్రత్యక్షం చేసుకోవచ్చు అది పెద్ద కార్యంకాదు కాని అవి తింటేమాత్రం ఆరోగ్య పోషణ విషయములో మీరు నిజంగా ఘనకార్యమే చేస్తున్నారన్న మాట ఈ ముసురులోనే విత్తనాలు చల్లాలి అన్ని ఆకుకూరల విత్తనాలు చల్లడం సంభవం కాకపోవచ్చు కనీసం ఒకటి రెండురకాల ఆకు కూరలనైనా పెంచవచ్చు వర్షాలు వెలిసిపోతే మళ్ళీ విత్తనాలు వనరుగా మొలకెత్తడానికి అవకాశం వుండదు అందువల్ల మనం ఇప్పుడే త్వరపడాలి అశ్రద్ధ చేయకూడదు

— ఆకాశవాణి సౌజన్యంతో

బారు కొలతలకు మెట్రిక్ కొలమానాలు

భార, కొలమానాల కంట్రోలర్ల సూచన

బెంగుళూరు, జూలై 15

ఈ కాలంలో వచ్చే అక్టోబరు నుండి బారుకొలతల కన్నిటికి మెట్రిక్ కొలమానాలు ఉపయోగించాలని రాష్ట్రభార కొలమానాల కంట్రోలర్ల సమావేశం నేడు సూచించింది ప్రస్తుతం జాలిపరిశ్రమలో మాత్రమే ఈ కొలమానం అమలు జరుపుతున్నారు

కృష్ణ ఉపనదుల నీటిమట్టం పెరుగుదల

విజయవాడ, జూలై 15

మైసూరురాష్ట్రంలో కొన్నిచోట్ల కృష్ణలోను, కృష్ణ ఉపనదులైన భీమ, మాలప్రభ, ఘటప్రభ, తుంగభద్ర, వరద నదుల్లోనూ నీటిమట్టం పెరుగుతున్నది.

ఈ నదుల్లో వరదమట్టం పెరిగినా భయపడేనవసరంలేదని,పల్లపుప్రాంతాల్లోని ప్రజలను మెట్టప్రాంతాలకు తరలించామని మైసూరు ప్రభుత్వ ప్రతినిధి అన్నారు

కృష్ణానదిలో బీజాపూరుజిల్లా ముధోళ్ వద్ద గంటకు అడుగుచొప్పున నీటిమట్టం పెరుగుతున్నదని మైసూరు ప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది అయితే నదికి ఎగువ ప్రాంతం బెల్గాంవద్ద వరద తగ్గు ముఖం పట్టింది

కృష్ణవరదవల్ల జాఖంభీ తాలూకాలో 7 గ్రామాలు, రాయబాగ్ తాలూకాలో కొన్ని గ్రామాలు నీటమునిగాయి ఘటప్రభ వరదలకు పి. ఘెంగా పట్టణం మరికొన్ని గ్రామాలు జలమయమయ్యాయి

కావేరి పరిస్థితి

మద్రాసురాష్ట్రంలో కావేరీనదిలో వరదలు తగ్గాయి మెట్టూరు రిజర్వాయర్లో నీటిమట్టం నిన్నరాత్రి అర్ధ అంగుళం తగ్గింది

కొయిలాడివద్ద కొలేరూన్ నదికి పడిన పెద్దగండిని పూడ్చివేసేపని ఇంకా పూర్తికాలేదు 1500 అడుగుల పొడవున్న ఈ గండిని మూడింట రెండువంతులే ఇప్పటికి మూసివేయ గలిగారు

కావేరీ వరదలవల్ల తంజావూరు జిల్లాలో మొత్తంపై 283 గ్రామాలు దెబ్బతిన్నవనీ, 20,000 పాకలు కూలిపోయాయనీ అధికారులు చెప్పారు పంటల్లో ప్రధానంగా కరువై సాగు మళ్ళు దెబ్బతిన్నాయి కరువై వరి మూడు నెలల పంట నారుమళ్ళు కొంత వరదల పాలయినందువల్ల ఈ సంవత్సరం 7 వేల ఎకరాలలో కరువై వరినాట్లు జరుగవు

పూనాలో 15 కోట్ల ఆస్తి నష్టం

ఇటీవలి వరదలవల్ల పూనానగరంలో 15 కోట్ల రూపాయల ఆస్తినష్టం జరిగిందని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చావన్ ఆలిండియా రేడియో విలేకరితో చెప్పారు పాన్ షేట్ ఖడక్ వసల ఆనకట్టలకు జరిగిన నష్టం 10 కోట్లు, పూనాలో ఇళ్లు కూలినందువల్ల జరిగిన నష్టం 5 కోట్లు వుంటుందని శ్రీ చావన్ అన్నారు

బ్రహ్మపుత్ర వరద తగ్గుముఖం

నిన్న పొంగుతున్న బ్రహ్మపుత్ర,దాని ఉపనదులలో నీటిమట్టం తగ్గిందని అధికారులు ప్రకటించారు

టెలిఫోన్ ఉద్యోగుల యూనియన్ దాతృత్వం

ప్రభుత్వం నిర్వహిస్తున్న టెలిఫోన్ ఫ్యాక్టరీ ఉద్యోగుల యూనియన్ కార్యనిర్వాహకవర్గం ప్రధాని సహాయక నిధికి ఒక రోజు వేతనం విరాళంగా సమర్పించాలని నిశ్చయించింది. ఇందువల్ల సుమారు ముప్పై వేల రూపాయలు వసూలు కాగలవు

పామర్రు భారతీసమితి ఆధ్వర్యమున ఇటీవల శ్రీ దత్తాత్రేయ విద్యాలయంలో శ్రీ తత్వానందస్వామి జన్మదినోత్సవం జరిగింది.

పూనాలో వరద బీభత్సం మానవ కృతమే

మహారాష్ట్ర సమితి తీర్మానం

నాగపూర్, జూలై 16

పూనాలో ఇటీవలి వరద బీభత్సం కేవలం ప్రకృతివైపరీత్యం కాదనీ, అది మానవకృతమనీ సంయుక్త మహారాష్ట్రసమితి నేడు తీర్మానించింది వరదను గురించి ప్రభుత్వం సకాలంలో హెచ్చరిక చేయలేదని విమర్శిస్తూ ఈ దుస్సంఘటనపై నిష్పక్షపాతమైన విచారణ జరిపించాలని కోరింది

కృష్ణ వరద బాధితులకు సాయం

శాసన సభ్యులు విశ్వేశ్వరరావుగారి విజ్ఞప్తి

విజయవాడ, జూలై 16

రోజు రోజుకు పెరుగుతున్న కృష్ణానది వరదలవల్ల అనేక గ్రామాలలో పల్లపు ప్రాంతాలు మునిగిపోయి, పేద ప్రజలు ఇండ్లువిడిచి తరలిపోవలసివచ్చినందున పడుతున్న ఇబ్బందులను, పశువుల మేతకొరత మున్నగు బాధలను అధికారులదృష్టికి తెస్తూ శ్రీ పిల్లలంక విశ్వేశ్వరరావు, ఎం ఎల్ ఏ యీ క్రింది ప్రకటన చేస్తున్నారు.

"నందిగామ తాలూకా కొత్తపేట, మున్నలూరు, విజయవాడ తాలూకా దాములూరు, కొటికలపూడి, మూలపాడు, జూపూడి, ఇబ్రహీంపట్టణం, పాములలంక మొదలగు గ్రామాలు కృష్ణ వరదలలో మునిగిపోయాయి రెవిన్యూ అధికారులు ముందుగానే జాగ్రత్తలు తీసుకుని పల్లపు ప్రాంతాలలో వుండే ప్రజానీకాన్ని మెట్ట ప్రాంతాలకు చేర్చుటకు చర్యలు తీసుకున్నారు

"తయినను యిప్పటివరకు పాత జూపూడి, ఇబ్రహీం పట్టణం, మూలపాడు బీదప్రజానీకం తమ ఇళ్ళువిడిచి మెట్టప్రాంతాలకు చేరుకుంటున్నారు

"కృష్ణానది వారంరోజులుగా పెద్ద వరదలలో యున్నది. సాధారణంగా పల్లపు ప్రాంతాలలో నివసించు బీద ప్రజలకు వారంరోజులుగా కూలిలేక అప్పుడే కరువుకు గురవుచున్నారు వరదలవలన తమ ఇళ్ళను విడిచిపెట్టి రావటంతో తీవ్రమైన కరువుకు గురవుచున్నారు.

"బీద ప్రజలను మెట్ట ప్రాంతాలకు చేర్చడమేకాక వారికి జిల్లా కలెక్టరుగారు తమకున్న అధికారంను వినియోగించి కొంత గ్రాంటు మంజూరుచేసి, బీద ప్రజలకు బియ్యం పంచిపెట్టుటకు సత్వర చర్యలు తీసుకోవాలసిందిగా కోరుచున్నాను

"పైగ్రామాల పశువులనిలబడుటకు స్థలంలేక, గడ్డివాములు తడిచిపోవుటవలన మేతలేక అనేక అవస్థలకు గురవుచున్నవి వాటిని కొండపల్లి, కేతనకొండ ప్రభుత్వ అడవులలో మేపుకొనుటకు వెంటనే పర్మిషను యివ్వగోర్తాను

అనేక ప్రాంతాలలో చిన్న చిన్న కాఫీహోటల్సు, చిన్న దుకాణములు పెట్టడం జరుగుతున్నది

ఈ ప్రాంతాలలో వెంటనే ఆరోగ్యశాఖాధికారులు ప్రజారోగ్యంకొరకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుచున్నాను.

నేటినుండి బెంగాల్లో సినిమా థియేటర్ ఉద్యోగుల సమ్మె

కనీస వేతనాలు అమలు జరపటానికి యజమానులు అంగీకరించనందున

కలకత్తా, జూలై 15

పశ్చిమ బెంగాలులోని నాల్గువందల సినిమా థియేటర్లలో పనిచేస్తున్న 11 వేలమంది పనివారు రేపు సమ్మె చేయనున్నారు ప్రభుత్వం గత సంవత్సరం నిర్ణయించిన కనీసవేతనాలను యజమానులు అమలు జరపడానికి నిరాకరిస్తున్నందుకు నిరసనగా సమ్మె చేస్తున్నామని బెంగాలు సినిమా ఉద్యోగుల సంఘ కార్యదర్శి నేడు ప్రకటించారు

కొంతమంది సినిమా థియేటర్ల యజమానులు ప్రభుత్వ నిర్ణయాన్ని అమలు జరపడానికి అంగీకరించారు అయితే వారిలోఅత్యధికసంఖ్యాకులు ప్రభుత్వ నిర్ణయాన్ని ఉల్లంఘిస్తున్నారు

సినిమా థియేటర్లలో పనిచేస్తున్న 150 మంది పనివారు నిన్నటినుండి నిరాహార దీక్షచేస్తున్నారు కూడా.

అస్సాం భాషా చట్టం

వచ్చే శాసనసభా సమావేశంలో సవరణ

కలకత్తా, జూలై 15

వచ్చే శాసనసభా సమావేశంలో అస్సాంఅధికార భాషా చట్టానికి సవరణ తీసుకొని వస్తామని అస్సాం ఆర్థిక మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అహమ్మద్ నేడు చెప్పారు

ఈ సవరణ ద్వారా చట్టంలో మహకుమ పరిషత్తుకు సంబంధించిన క్లాజును తొలగిస్తారు

తమిళనాడు లేఖ

ద్రవిడమున్నేట్రకజగం రాజకీయాలు

తమిళనాడులో ద్రవిడ మున్నేట్ర కజగం ఎన్నికల సంరంభంలో అప్పుడే సభలు - సమావేశాలూ వగైరా ప్రారంభించింది ఈ మధ్య ద్రవిడ మున్నేట్ర కజగం కార్యదర్శి ఒక సభలో ఉపన్యసిస్తూ 'పాత జస్టిస్ పార్టీ నాయకులు' రూపొందించిన రాజకీయ విధానమే తమ రాజకీయాలకు మూలమన్నారు జస్టిస్ పార్టీ చేబట్టిన కొన్ని సూత్రాలు ఉత్తమమైనవని ఆయన ప్రకటించారు అయితే ఆ సూత్రాలేమిటో మాత్రం ఆయన వివరించలేదు

ద్రవిడ మున్నేట్రకజగం చేబట్టిన ఆ 'అసంపూర్ణ కార్యక్రమం' ఏమిటంటే ఇప్పుడు దక్షిణభారతంగా వాసికెక్కిన పాతమద్రాసు రాజధానిని విముక్తిచేయడం, అప్పుడు కాంగ్రెసు ఆరంభించిన 'స్వాతంత్ర్యోద్యమాన్ని' జస్టిస్ పార్టీ ఎదిరించింది బ్రాహ్మణేతర రాజ్యమే తమ లక్ష్యమని ప్రకటించింది.

1935 ఎన్నికల్లో జస్టిస్ పార్టీ పోదిలోకి రాకుండా పోయింది. ఆ తర్వాత రెండో ప్రపంచ యుద్ధపు రోజుల్లో బ్రిటిష్ సామ్రాజ్యవాదుల్ని ఆసరాగా చేసుకొని మళ్ళీ రంగంలోకి రావాలని చూచింది. కాని దక్షిణాదిని కూడా జాతీయ భావాలు బాగా పాతుకుపోవడంవల్ల ప్రయోజనం లేదని భావించింది ఆ తర్వాత జస్టిస్ పార్టీ అండదండలతో తమిళ నాడులో 'ఆత్మగౌరవంగలవారి ఉద్యమం' ఒకటి శ్రీ ఇ వి. రామస్వామి నాయకర్ నాయకత్వాన బయలుదేరింది ఇది బ్రాహ్మణేతరులకు మంచి సదుపాయాలు కలుగజేయాలని తలపెట్టింది అయితే అంతటితో ఆగకుండా కులాలు-మతాలు పోవాలన్న సాంఘిక విప్లవం రావాలనే నినాదాలివ్వడం మొదలుపెట్టింది మతాలనూ, దేవాలయాలనూ ఎదిరించింది ఇది చూచి జస్టిస్ పార్టీలోని భూస్వాములకు కంగారు పుట్టింది దాంతో వారు రామస్వామి నాయకర్ ఉద్యమంనుంచి తప్పుకొని, పాత జస్టిస్ పార్టీనంతా ఆయనకు వదలిపెట్టారు

1944 లో సేలంలో శ్రీ రామస్వామి నాయకత్వాన జస్టిస్ పార్టీ మహాసభ జరిగింది. జస్టిస్ పార్టీ పేరు తీసేసి ద్రవిడకజగం అని పేరు పెట్టారు. అప్పటినుండి 'ద్రవిడస్థాన్' నినాదంకూడా లేవదీశారు.

1945 లో జనరల్ ఎన్నికలు జరిగినప్పుడు కాంగ్రెసు బ్రహ్మాండమయిన విజయాలు సాధించడంతో ద్రవిడ కజగం దెబ్బతిన్నది

1947 ఆగస్టు 15 న భారత దేశం స్వతంత్రమయింది కాని ద్రవిడకజగం ఈ "స్వాతంత్ర్యాన్ని "గుర్తించలేదు ఆ రోజును"విచారదినం"జరపమని పిలుపునిచ్చింది జాతీయ భావాలకు రొమ్ము విరిచింది అయినా ద్రవిడకజగం చర్యల్ని జనం అంతగా లక్ష్యపెట్టలేదు.

శ్రీ నాయకర్ అవలంబిస్తున్న యీ వేర్పాటు ధోరణిని ద్రవిడకజగంలోనూ చాలామంది అంగీకరించలేకపోయారు అలా అసంతృప్తి చెందిన వారందరికీ శ్రీ సి యన్ అన్నాదొరై నాయకత్వం వహించాడు. జాతీయోద్యమ ప్రాముఖ్యాన్ని, విలువనూ ద్రవిడకజగం హర్షించాలని ఆయన వాదించాడు భారతదేశం స్వతంత్రమయిందన్న సంగతి గ్రహించాలన్నాడు ద్రవిడస్థాన్ సాధించడానికి ప్రయత్నం కొనసాగిస్తున్నా, ద్రవిడకజగం కాంగ్రెస్ సాగించిన స్వాతంత్ర్యోద్యమ విజయాలను హర్షించాలన్నాడు

శ్రీ నాయకర్-అన్నాదొరైల మధ్య వ్యక్తిగత భేదాలుకూడా ఏర్పడ్డాయి 1949లో 72 ఏళ్ళ వయస్సున్న ఆ నాయకర్ 27 ఏళ్ళవయస్సుగల యువతిని వివాహమాడాడు ఇది సాంఘిక సంస్కరణలకు విరుద్ధమని అన్నాదొరై ఎదిరించాడు ద్రవిడకజగాన్ని వదలిపెట్టి, ద్రవిడమున్నేట్రకజగం స్థాపించాడు

అప్పటినుంచీ అంటే 1949 నుంచీ ద్రవిడకజగం క్షీణించసాగింది. తన అనుయాయులందరిచేతా "పెరియార్" (మహావ్యక్తి)గా కీర్తించబడిన ఆ రామస్వామినాయకర్ రాజకీయరహితుడుగా తయారయ్యారు

"ద్రవిడస్థాన్" నినాదం ఆచరణ సాధ్యం కాదని ఆయన వదలిపెట్టారు కాంగ్రెస్ ముఖ్యమంత్రి శ్రీ కామరాజుకు సదా నమ్మినబంటుగా తయారయ్యారు

ఈ పన్నెండేళ్ళలోనూ ద్రవిడ మున్నేట్ర కజగంకూడా ఎంతో మార్పుచెందింది ఇప్పుడు దీనికి 4800 శాఖలూ, నాలుగున్నర లక్షల సభ్యత్వమూ వుంది గత సాధారణ ఎన్నికల్లో ద్రవిడ మున్నేట్ర కజగానికి 17 లక్షల ఓట్లు వచ్చాయి

ఈ మధ్య శ్రీ ఇ వి కె సంపత్తు విడిపోవడంతో ద్రవిడమున్నేట్ర కజగానికి కొంత దెబ్బ తగలకపోలేదు అయినా తిరుగుబాటుదార్లంతా బయటికి పోవడంతో గట్టి సరుకు దిగబడిందని వారి భావం.

ప్రస్తుత నిర్మాణాన్ని, బలాన్ని కాపాడుకుంటూ మరింత ముందుకు పోవాలని ద్రవిడ మున్నేట్రకజగం కోరుకోవటం సహజం కాంగ్రెసును ఎదిరిస్తూ, అందుకని జస్టిస్ పార్టీ వారసులుగా వ్యవహరించాలని వారి సంకల్పం శ్రీ రామస్వామి నాయకర్ జస్టిస్ పార్టీ వారసత్వానికి తిలోదకాలిచ్చి ద్రోహబుద్ధితో కాంగ్రెసులో కలిసి పోయాడని వారి ప్రచారం ద్రవిడమున్నేట్రకజగం ఒక్కటే పాత జస్టిస్ పార్టీ పతాకను నిలబెట్టగలదని వారి కొత్త నినాదం

త్వరలోనే ద్రవిడ మున్నేట్రకజగం మదురైలో మహాసభ జరుపబోతోంది కాంగ్రెసుకు తాము ఎలా "సాంప్రదాయక శత్రువు"లో, కాంగ్రెసుపాలనని ఎదిరించడానికి ఏమిచేయనున్నారో మదురై మహాసభలో నిర్ణయించవచ్చు ప్రతిపక్షాల సంఘటనను ఏర్పర్చాలని ద్రవిడ మున్నేట్రకజగం అధ్యక్షుడు శ్రీ అన్నాదొరై సంకల్పం రానున్న ఎన్నికల్లో వంద నియోజకవర్గాలలో ద్ర ము క. పోటీచేసి గెలవవచ్చునని ఆయన విశ్వాసం. మిగతాచోట్ల ఇతరుల్ని బలపర్చాలని ఆయన ఉద్దేశం

భారతదేశ ఆధునిక చరిత్ర

సోవియట్ లో ప్రచురణ

న్యూఢిల్లీ, జూలై 16

సోవియట్ దేశంలోవున్న భారతీయ భాషా, సంస్కృతీవేత్తల బృందం వెంకటి "భారతదేశ ఆధునిక చరిత్ర" అనే పేరుతో ఒక గ్రంథాన్ని ప్రచురించింది 17వశతాబ్దంమధ్యనుండి ప్రథమ ప్రపంచయుద్ధం సమాప్తమయ్యేంత వరకూ భారతదేశ ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పరిణామాలను గురించి ఆ గ్రంథంలో వారు వివరించినట్లు టాస్ వార్తాసంస్థ నేడిక్కడ తెలిపింది.

భారతీయ కళలకు, ఆధునిక భారతీయ సాహిత్యాభివృద్ధికి ఈగ్రంథంలో ప్రత్యేక స్థానం యిచ్చారు

గుంటూరు కలెక్టర్ బదిలీలో ఆర్థిక మంత్రి జోక్యం?

గుంటూరు, జూలై 14

గుంటూరు జిల్లా కలెక్టర్ గా వున్న శ్రీ జి. వి ఎస్. మణిగారు కలెక్టర్ పదవినుండి, మత్స్యశాఖ డైరెక్టరుగా నియమింపబడటంలో ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి జోక్యం వున్నట్లు అనుకొంటున్నారు.

ఇటీవలనే గుంటూరునుంచి బదిలీచేయబడిన జిల్లా కలెక్టర్ శ్రీ జి వి యస్ మణి, గుంటూరువచ్చి ఒక సంవత్సరమైనా కాలేదు ఈ స్వల్పకాలంలోనే ఆయన తన నిష్పక్షపాతంచేతను, న్యాయ ప్రవర్తనచేతన, ప్రజాసేవాతత్పరత చేతను ప్రజల మన్ననలను పొందగలిగారు.

అయినా ముఠాతత్వాలతోను, స్వార్థంతోను సతమత మవుచున్న మంత్రివర్గంలోకిది నచ్చలేదని తెలిసింది

శ్రీ మణి బదిలీకి ముఖ్యంగా మూడు కారణాలు చెప్పుకుంటున్నారు

మొదటిది ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖా మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి సూచించిన పేరును పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవికి శ్రీ మణి సిఫార్సు చేయలేదట

రెండవది ఎరువుల పంపిణీ విషయంలో శ్రీ మంతెన వెంకట్రాజుగారికి అనుకూలంగా చేయక, బ్రహ్మానందరెడ్డిగారి మాటను త్రోసిపుచ్చినారట మూడవది స్థానిక ఛోటా కాంగ్రెస్ నాయకులు చెప్పిన అవక తవక, అక్రమ చర్యలు చేయలేదట !

ఈ మూడు కారణాలవల్లా వీరిని గుంటూరులో జిల్లా కలెక్టరుగా వుంచకూడదనీ, విశేషించి, యింత స్వతంత్రంగా వ్యవహరించేవారి చేతులో బాధ్యతగల ముఖ్యశాఖను దేనినీ వుంచకూడదనీఆలోచించి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు ఆయనకు మత్స్యశాఖ డైరెక్టరు పదవిని యిప్పించారట !

(వి వి)

గుంటూరు ఓటర్ల లిస్టు

గుంటూరు, జూలై 18

గుంటూరు మునిసిపాలిటీ వారు తాము తయారు చేసిన ఓటరులిస్టులను జూలై 1 వ తేదీనుంచి అన్ని వార్డుల లోనూ ప్రకటించియున్నారు

ఓటరులు తమ అభ్యంతరాలున్న యెడల తెలుపుకొనుటకు జూలై నెలాఖరువరకూ గడువొసంగబడినది

(వి వి)

రేడియో

మంగళవారం, జూలై 18
శక 1883 ఆషాఢం 27

విజయవాడ

357 1 మీ (840 కిలోసై)

ఉదయం 6-30 శుభోదయం, 6-35 భక్తిరంజని త్యాగరాజ సంకీర్తనలు; 6-55 ప్రసార విశేషాలు, 7-0 తె వా; 7-15 ఎస్ పి. భానుమతి, 7-45 సంగీత శిక్షణ, 8-0 అం. వా, 8-15 హిం. వా, 8-30 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం 11-30 లలిత సంగీతము, 11-40 ఉన్నత పాఠశాలలకు (హై 8); 12-10 వేణువు నిలయ విద్వాంసుడు, 12-30 కార్మికులకు (హై. 8); 1-0 పేరంటం - స్త్రీల కార్యక్రమం, 1-30 లయ విన్యాసం, 1-50 తె. వా, 2-0 ప్రసార సమాప్తి.

సాయంత్రము: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 గ్రామ వా, 6-15 సాహిత్య నందిని, 6-30 గ్రామస్థులకు; 7-0 తె వా; 7-15 గ్రామస్థులకు; 7-45 వార్తావాహిని (హై 8), 8-0 ఎస్. పి భానుమతి, 8-30 ఉభయ కుశలోపరి - శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8-45 ఫిల్మ్ సంగీతం; 9-0 అం. వా; 9-30 కైవల్య సోపానలహరి- సంగీత రూపకము (హై 8), 10-30 ప్రసార సమాప్తి

హైద్రాబాద్ - (ఎ)

405 4 మీ (740 కిలోసై.)

ఉదయం 6-30 సుప్రభాత్, 6-35 భక్తిరంజని (వి 8), 6-55 కార్యక్రమ వివరణ, 7-0 తె. వా, 7-15 విజయవాడకలె; 7-45 సంగీత శిక్షణ; 8-0 అం వా, 8-15 హిం.వా, 8-30 రంగారావ్ కాదంబరీ ఖయాల్ విభాగ్, 8-45 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ); 12-30 కార్మికులకు; 1-0 సుగమ్ సంగీత్, 1-15 రంగారావ్ కాదంబరీ ఖయాల్ కేకేక్; 1-30 వాద్యగోష్ఠి నిలయ విద్వాంసులు; 1-50 తె. వా, 2-0 హై బి కలె, 2-10 ఉ వా, 2-20 హై బి కలె, 2-30 ప్రసార సమాప్తి

సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్యనందిని (వి 8), 6-30 'నగరవాణి; 7-0 తె. వా; 7-15 మరాఠీ శ్రోతలకు- చిత్రసంగీత్, 7-30 ఆంధ్రలో గ్రంథాలయోద్యమం - ప్రసంగము, 7-40 డాక్యుమెంటరీ చిత్రసమీక్ష, 7-45 'రేడియో వార్తావాహిని' 7-55 విరామ సంగీతం 8-0 టాగూర్ కె నారీపాత్ర ప్రసంగము 8-10 విరామ సంగీతం; 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8-25 విరామ సంగీతం, 8-30 పన్నాలాల్ ఘోష్ భాన్సురీ 9-0 అం వా, 9-15 ఉ వా, 9-30 క్లారినెట్ నిలయవిద్వాంసుడు, 10-0 రంగారావ్ కాదంబరీ ఖయాల్ కైత్ కల్యాణ్, 10-30 ప్రసార సమాప్తి

హైద్రాబాద్ - బి

49 02 మీ (6120 కిలోసై)

ఉదయం 6-30 హై ఎ కలె, 8-45 ప్రసారసమాప్తి.

40.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం 11-40 హై. ఎ. కలె 12-10 శాస్త్రీయసంగీత్, 12-30 హై ఎ కలె; 2-0 శాంతా సుబ్రహ్మణ్యం, 2-30 ప్రసార సమాప్తి

60 12మీ (4990 కిలోసై)

సాయంత్రం 6-0 హై. ఎ. కలె, 6-30 గ్రామస్థులకు, 7-0 తె. వా, 7-15 గ్రామస్థులకు, 7-45 హై ఎ. కలె, 8-0 వయొలిన్- నిలయ విద్వాంసుడు, 8-15 హై ఎ కలె, 9-15 శాంతా సుబ్రహ్మణ్యం, 9-30 కైవల్య సోపానలహరి - అల్లూరి వెంకటాద్రి స్వామి కీర్తనల ఆధారముగా గొని రచించిన సంగీత రూపకం, 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి

211 3 మీ (1420 కిలోసై)

ఉదయం 6-55 మద్రాస్ ఎ కలె, 7-0 తె వా; 7-15 సంగీత మంజరి, 7-30 మ ఎ కలె, 8-0 అం వా, 8-15 ప్రసార సమాప్తి

211 3 మీ (1420 కిలోసై)

మధ్యాహ్నం 12-0 కార్మికులకు [తమిళం] తిరుచ్చి కలె, 12-30 మ ఎ కలె, 1-0 భజన కీర్తనలు, 1-30 అం వా, 1-40 గానమంజరి, 1-50 తె వా; 2-0 మధురగీతం, 2-10 మ ఎ కలె, 2-40 ప్రసార సమాప్తి

211 3 మీ (1420 కిలోసై)

సాయంత్రం 5-30 పాశ్చాత్య సంగీతం; 5-50 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం), 6-0 అం. వా, 6-5 మ ఎ కలె, 6-15 కార్యక్రమ వివరణ (తమిళం), 6-20 గురువమ్మాళ్ రామస్వామి, 7-0 తె వా, 7-15 గోటువాద్యం నిలయ 7-30 నూల్ మతిప్పురై - పుస్తక సమీక్ష (తమిళం), 7-45 మ ఎ కలె, 9-0 అం వా, 9-15 తిరుడన్ మగళ్ నాటిక (తమిళం), 9-30 ఆంగ్ల ప్రసంగము, 10-0 మ ఎ. కలె, 10-30 ప్రసార సమాప్తి

పంచాయతీల వార్షిక మహాసభలు

సమితులు బాధ్యత వహించాలని అభివృద్ధిశాఖ కమిషనర్ల సూచన

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, జూలై 15

ప్రతి పంచాయతీ సమితి తన ప్రాంతంలోని పంచాయతీలన్నింటితోను ఏటా ఒక సమావేశం జరిపించే బాధ్యత తీసుకోవాలనే సూచనను నేడిక్కడ అంతమైన సమాజాభివృద్ధిశాఖ కమిషనర్ల వార్షిక సమావేశంలో చేశారు

పంచాయతీ సంస్థల సమస్యలను, వాటి కార్యకలాపాల వ్యవస్థను అధ్యయనం చేసి పంచాయతీ రాజ్యాభివృద్ధికి తోడ్పడేందుకు రాష్ట్రస్థాయిలోను, దేశం మొత్తానికీ అనధికార సంస్థలు ఏర్పాటు కావాలన్న సూత్రాన్ని యీ మహాసభ ఆమోదించింది.

గ్రామ సభ చట్టరీత్యా ఏర్పడిన సంస్థ కావాలనీ, అందులో ఆ గ్రామ ఓటర్లందరు సభ్యులు కావాలనీ మహాసభ అభిప్రాయ పడింది ఆ గ్రామ పంచాయతీ వార్షిక బడ్జెట్‌ను చర్చించి, వార్షిక కార్యక్రమానికి తగు సూచన లివ్వడం ఆ సంస్థ ప్రధాన కర్తవ్యం కావాలి

స్థానికంగా పన్నులను విధించేందుకు పంచాయతీలకు ప్రోత్సాహమివ్వడమే గాక భూమి శిస్తులో కొంత భాగాన్ని ఇవ్వడంతోపాటు కొన్ని కొన్ని సందర్భాలలో అందుకు తగు విధంగా గ్రాంటులు కూడా ఇవ్వాలని ఆ మహాసభ అభిప్రాయపడింది భూమిశిస్తు వసూలుచేసే బాధ్యతను, భూమికిసంబంధించిన లెక్కలను తయారుచేసే బాధ్యతను చిట్టచివరకు పంచాయతీలకే అప్పగించాలని, పంచాయతీలకు అదనపు ఆదాయం కలిగించడంకొరకు చేపలుండే జలాశయాలు, పశువులబీళ్లు, తదితర సామూహిక వనరులను పంచాయతీలకు దాఖలు పరచాలన్నారు.

గ్రామాలలో మానవశక్తి వినియోగించుకొనే పథకాలు, మహిళా మండలుల నిర్మాణం, వయోజన విద్య మున్నగు సమస్యలను చర్చించి కొన్ని సూచనలు చేశారు

భూమిలేని వ్యవసాయ కార్మికులు జనాభాలో తగినంత పెద్ద భాగంగా వున్న గ్రామాలలో వారికి ఇండ్లస్థలాలను సేకరించడం కోసం రాష్ట్రాలకు సహాయ పడేందుకు ఐదుకోట్లు రూపాయలు కేటాయించాలి. ఇదివరకు గ్రామీణ గృహనిర్మాణ పథకం క్రింద కేటాయించిన 12 కోట్ల 70 లక్షల రూపాయల మొత్తంగాక ఇది అదనపు మొత్తంగా వుంటుందని తెలిపారు హరిజనులకు, వ్యవసాయ కార్మికులకు, ఇతర పేదలకు ముందు ప్రాధాన్యమివ్వాలన్నారు

సమాజాభివృద్ధి శాఖల బాధ్యత వహించే మంత్రుల సభ జూలై 17 వ తేదీన జరుగుతుంది

తెలుగు అవార్డు చిత్రాల ఉత్సవం

విజయవాడలో ప్రారంభం

విజయవాడ, జూలై 15

అవార్డులు పొందిన తెలుగు చిత్రాల ఉత్సవానికి ఈ నెల సాయంత్రం స్థానిక విజయాటాకీస్‌లో వాహినీవారి "బంగారుపాప" చిత్రంతో ప్రారంభం జరిగింది

ఇంతకుముందు అవార్డులు పొందిన హిందీచిత్రాలను వరుసగా ప్రదర్శించారు.

సభకు ఆంధ్రప్రభ సంపాదకులు శ్రీ నీలంరాజు వెంకట శేషయ్య అధ్యక్షత వహించారు ఉత్సవాలను "విశాలాంధ్ర" సంపాదకులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు ప్రారంభోత్సవం జరుపుతూ సినీ ప్రేక్షకుల స్థాయిని పెంచడానికి ఇలాంటి ఉత్సవాలు ఎంతగానో దోహదం చేయగలవన్నారు ఫిలిం చిత్రాలు ప్రజాభ్యుదయానికి దోహదం చేయవలసిన అవసరం కలదన్నారు

అధ్యక్షులు శ్రీ వెంకట శేషయ్య ప్రసంగిస్తూ ఫిలించిత్రాలకు రెండు వైపులా పదునుకలదనీ, మంచి చిత్రాలైతే ప్రజలను ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్ళగలవనీ, చెడుచిత్రాలైతే ప్రజలను చెడుమార్గాలకు పట్టించగలవనీ అన్నారు

అంతర్జాతీయ చలనచిత్ర సంస్థ అధ్యక్షుడు శ్రీ కాట్రగడ్డ నరసయ్య ప్రసంగిస్తూ ఆ సంస్థ లక్ష్యాలను వివరించారు సంస్థను నిన్ననే రిజిష్టరు కూడా చేయించామని తెలిపారు

విజయాటాకీస్ మేనేజర్ శ్రీ ఇ లక్ష్మణరావుగారి కృతజ్ఞతాభివందనలతో సభ జయప్రదంగా ముగిసింది

భారతదేశం తన 4 వ పంచవర్ష ప్రణాళికను పూర్తిచేయగలగడానికి రెండు వేలకోట్ల డాలర్ల విదేశ సహాయం కావాలని ప్రొఫెసర్ మహలనోబిస్ లండన్‌లో చెప్పారు.

విజయవాడలో ఆర్. టి. సి. డివిజనల్ కార్యాలయ ప్రారంభం

కృష్ణాజిల్లా కలెక్టరుచే

విజయవాడ, జూలై 15

కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ రామ్ కె వేపాగారు నేటి సాయంత్రం ఇచ్చట బస్సుస్టాండుదగ్గర కొత్తగా నిర్మించిన రోడ్డురవాణా సంస్థ డివిజనల్ కార్యాలయాలకు ప్రారంభోత్సవంచేశారు

విజయవాడ డివిజనల్ ఆఫీసరు శ్రీ కె అప్పారావుగారు అతిథులకు స్వాగతంచెప్పి, రోడ్డు రవాణాసంస్థ పరిపాలనపై సమర్థవంతమైన అజమాయిషీ చేయటానికి ఇచ్చట కార్యాలయాలు ఏర్పాటు చేయటం వలన వీలుకలుగు తుందన్నారు

విజయవాడ డిపోలో ఒత్తిడిని తగ్గించటానికి నూజివీడు, జగ్గయ్యపేటలలో బస్సు డిపోలను ఏర్పాటు చేస్తామన్నారు ప్రయాణీకుల సౌకర్యార్థం మచిలీపట్నం, గుడివాడ, నూజివీడు, జగ్గయ్యపేటలలో బస్సు స్టాండులను ఏర్పాటు చేస్తామనీ, మార్గమధ్యంలో అవసరమైనచోట్ల ప్రయాణీకులస్టాండులను నిర్మిస్తామనీ చెప్పారు.

ఆయాప్రాంతాల్లో ఉద్యోగులకు సౌకర్యాలు కూడా కల్గిస్తామన్నారు

శ్రీ వేపాగారు ప్రసంగిస్తూ, బస్సులలో కంప్లైంటు పుస్తకాలు పెట్టటం బాగుందని, ప్రయాణీకులు తమ అభిప్రాయాలను అందులో వ్రాస్తూవుండాలనీ కోరారు ఉద్యోగులు విమర్శలను సహృదయంతో తీసుకొని, సంస్థను సమర్థవంతంగా నడపటానికి ప్రయత్నించాలనీ, జాతీయం చేసినందుకు వస్తున్న విమర్శలను పోగొట్టాలనీ కోరారు జాతీయం చేయటం వలన ప్రస్తుతం కొన్ని ఇబ్బందులు కలుగుతున్నప్పటికీ ముందుముందు అభివృద్ధిచెందుతుందనీ, చెందాలనీ కోరుతూ తమ ప్రసంగం ముగించారు

చీఫ్ ట్రాఫిక్ ఆఫీసరు శ్రీ వాసుదేవన్ గారు అభినందనలు తెలియచేశారు. (వి వి)

వన్యమృగాల రక్షణ కేంద్రం

నాగార్జునసాగర్ వద్ద ఏర్పాటు

హైద్రాబాద్, జూలై 15

నాగార్జునసాగర్ ఆనకట్టవద్ద వన్య మృగాల సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది

నాగార్జునసాగర్‌కు చుట్టూ దట్టమైన అడవులున్నాయి

ఈ అడవుల్లో వున్న పెద్దపులులను, చిరుతపులులను, ఎలుగుబంట్లను, ఇక్కడ ప్రత్యేకంగాలభించే వింతరకం లేళ్ళను ఈ వన్యమృగ కేంద్రంలో పెంచుతారు. ఈ స్థలానికి మోటారుబళ్ళద్వారా వెళ్ళడం సాధ్యం కాబట్టి మోటారుబోట్లను ఇందుకై ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తారు

సాలార్‌జంగ్ మ్యూజియం జాతీయ సంస్థగా ప్రారంభోత్సవం

హైద్రాబాదు, జూలై 15

సాలార్‌జంగ్ మ్యూజియం జాతీయ సంస్థగా మారిన సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ జూలై 20 వ తేదీన ప్రారంభోత్సవం జరుపుతారు

ఈ మ్యూజియంను కేంద్రం స్వాధీనం చేసుకొని ఒక శాసనాన్ని తయారుచేసింది జూలై 1 నుండి ఇది కేంద్ర సంస్థగా ఉంటుంది దీనికొక బోర్డును ఏర్పాటు చేశారు ఆ బోర్డుకు ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు అధ్యక్షుడు దీని ప్రథమ సమావేశం జూలై 21వ తేదీన జరుగుతుంది (వి వి)

కాశ్మీర్‌కు శ్రీ నెహ్రూ పయనం

న్యూఢిల్లీ, జూలై 15

మూడురోజులు పర్యటించే నిమిత్తం ప్రధానినెహ్రూ రేపు కాశ్మీర్ వెడుతున్నారు ఆయనవెంట విదేశాంగ శాఖ కార్యదర్శి ఉంటారు.

ఇరాక్‌లో 10 వే మంది ప్రదర్శన

కత్తి, డాలుధరించి నృత్యం

బాగ్దాద్, జూలై 15

"మనదేశమైనకువైత్‌ను విముక్తిచేయవలసిందే"ని ప్రధాని కాశింను కోరుతూ బాగ్దాద్‌లోని విముక్తి స్క్వేర్‌లో పదివేలమంది ఇరాక్ రైతులు, తదితర ప్రజలు నేడు ప్రదర్శనలు జరిపారు

తమ కోర్కెను గురించి పాటలు పాడుకొంటూ, కత్తి, డాలు ధరించి ప్రజలు నృత్య ప్రదర్శనం చేశారు

ప్రజల ఊరేగింపు నగర వీధుల్లో మూడు గంటలసేపు జరిగింది ప్రధాని కాశిం వందన స్వీకారం చేశారు

ఇరాక్ రిపబ్లిక్ మూడవ వార్షికోత్సవ సందర్భంలో నిన్నటినుండి ఊరేగింపులు, ప్రదర్శనలుజరుగుతున్నాయి ఊరేగింపులో కాశిం ఫోటోలు వందలకొలది ఎగురవేశారు

"ఇరాక్ ఐక్యతవర్ధిల్లాలి","కువైత్‌ను వ్యతిరేకంగా సామ్రాజ్యవాదులు చేసే కుట్రలు నశించాలి", "అరబ్ జాతి గుండెల్లో ఇజ్రాయిల్ విషపుకత్తి", "అల్జీరియా ప్రజలు విజయం చేపట్టాలి" అనే పెద్దలైన నినాదాలుగల అట్టలు వేలాదిగా ఎగురవేశారు.

ఊరేగింపువెంట వందన స్వీకారం చేస్తూ ప్రధాని కాశిం నడిచాడు

కేరళ కమ్యూనిస్టు సమితి సమావేశం

జూలై 17ను త్రిచూర్‌లో

త్రిచూర్, జూలై 15

కేరళ కమ్యూనిస్టు సమితి సమావేశం జూలై 17 నుండి ఇక్కడ నాలుగు రోజులపాటు జరుగనున్నది సమావేశంలో ప్రవేశపెట్టనున్న తీర్మానాలు రేపు కార్యవర్గం చర్చిస్తుంది కేరళ మున్సిపల్, పంచాయతీ ఎన్నికలలో పార్టీ అనుసరించవలసిన వ్యూహాంగురించి ఈ సమితి సమావేశంలో చర్చిస్తారని తెలుస్తుంది. కేరళ రాజకీయ పరిస్థితిని కూడా సమావేశంవారు చర్చిస్తారు

ఉత్తర బొంబాయి నుండే శ్రీకృష్ణమీనన్ పోటీ

న్యూఢిల్లీ, జూలై 1

లోగడ తాను ఎన్నికైన ఉత్తర బొంబాయి నియోజకవర్గం నుండే వచ్చే ఎన్నికలలో పోటీ చేస్తానని భారత రక్షణ శాఖా మంత్రి శ్రీ కృష్ణమీనన్ నేడిక్కడ అన్నారు పంజాబు లేక ఇతర చోట్ల నుండిపోటీ చేస్తానని వెలువడిన వార్తలు యదార్థంకాదని చెప్పడానికే ఈ ప్రకటన చేస్తున్నానని ఆయన చెప్పారు.

ఢిల్లీయూనివర్సిటీలో రద్దీ

న్యూఢిల్లీ, జూలై 15

ఢిల్లీ యూనివర్సిటీలో ఈసంవత్సరం విద్యార్థుల ప్రవేశం రద్దీ ఎక్కువగా అధికారులు, వివిధ కళాశాలలలో సీట్లసంఖ్యను పెంచాలని నిర్ణయించారు

'భారత నాట్యాలయ' రష్యా పర్యటన పూర్తి

న్యూఢిల్లీ, జూలై 14

ఇటీవల సోవియట్ యూనియన్ సందర్శించిన భారత నృత్యబృందం "భారత నాట్యాలయ" తన కార్యక్రమాన్ని నిన్న మోల్డావియాలోని బెల్ట్సీవద్ద ప్రదర్శనాలు యివ్వడంతో ముగించింది.

సోవియటులోని యారోస్లావల్, మాస్కో, ఖార్కోవ్, క్రిమియా, ఒడెస్సాలలో ఈ బృందం యిచ్చిన ప్రదర్శనలను జూచి ప్రజలు ముగ్ధులైనారు భారతీయ నర్తకులకళ ప్రసిద్ధమైనదని డి.విట్రీ బ్రానిష్కోవ్ అనే విమర్శకుడు వ్యాఖ్యానించినట్లు 'టాస్' ప్రకటించింది

రష్యాపై అమెరికా, బ్రిటన్ల ఆరోపణ

అణ్వాస్త్ర పరీక్షల నిషేధ చర్చలను భగ్నం చేస్తున్నదట

వాషింగ్టన్, జూలై 15

అణ్వాస్త్ర పరీక్షల నిషేధంపై జెనీవాలో బ్రిటన్, అమెరికా, సోవియట్ యూనియన్‌ల మధ్య జరుగుతున్న సంప్రతింపులను విఫలంచేయాలని సోవియట్ యూనియన్ ప్రయత్నిస్తున్నదని అమెరికా, బ్రిటన్‌లు నేడు మాస్కోలో సోవియట్ ప్రభుత్వానికి అందజేసిన పత్రంలో ఆరోపించాయి

"మానవత్వ" రక్షణ కొరకు జెనీవా సమావేశంలో సంప్రతింపులకు గట్టిగా సిద్ధపడవలసిందంటూ సోవియట్ ప్రభుత్వాన్ని పశ్చిమదేశాలుకోరాయి

ఈ పత్రం ప్రతిని ఇక్కడ అమెరికా విదేశాంగశాఖ విడుదల చేసింది.

సాంకేతికవిద్యకోసం కేరళలో తహతహ

సీట్లకోసం విద్యార్థుల విపరీతమైన యత్నాలు

తిరువనంతపురం, జూలై 16

కేరళలో నేడు సాంకేతిక విద్యకోసం తహతహ ఎక్కువైంది ఇంజనీరింగ్ వైద్యకళాశాలల్లో సీట్లకోసం యువతీ యువకులు ఎగపడుతున్నారు సాంకేతిక విద్యలో పట్టభద్రులైన వారికి నిరుద్యోగసమస్య వుండదనే భరోసావుంది

సాధారణ విద్యలో భారతదేశంలో అంతటిలోకీ కేరళదే అగ్రతాంబూలం కాని సాంకేతిక విద్యలో కేరళకు 12వ స్థానం మాత్రమే లభించుతుంది

ఇటీవలవరకూ కేరళలో సాంకేతిక విద్య అంటే అంతగా మోజులేదు

1955 లో కేరళలోని ప్రతి పదిలక్షలమందికీ 7 8 మాత్రమే ఇంజనీర్లు వుండేవారు అఖిలభారతంలో చూస్తే సగటున ప్రతి పదిలక్షలమందికి 18 4 ఇంజనీర్లున్నారు

అదే సంవత్సరంలో సోవియట్ యూనియన్‌లో ప్రతి పదిలక్షల జనాభాకూ 355 మంది చొప్పున ఇంజనీర్లున్నారు అమెరికాలో 158మంది చొప్పున వున్నారు

ఇక డాక్టర్ల విషయంలో చూస్తే 1955 లో కేరళ మరీ తక్కువస్థితిలో వుంది అఖిలభారతంలో సగటున ప్రతి పది లక్షల జనాభాకూ 8.1 చొప్పున డాక్టర్లు వుండగా కేరళలో 5.3 మాత్రమే వున్నారు అదే సంవత్సరంలో రష్యాలో ప్రతి పది లక్షల జనాభాకు వందమంది డాక్టర్లూ, అమెరికాలో 43 5 మందీ వున్నారు

కాని యిప్పుడు కేరళలో పరిస్థితి మారుతోంది. యేడాదికి దాదాపు 220 మంది ఇంజనీరింగ్ పట్టభద్రులు తయారవుతున్నారు తృతీయ ప్రణాళికా కాలం ముగిసేలోపున సంఖ్య యింకా పెరుగుతుంది

ఇప్పుడు కేరళలో ప్రభుత్వ యాజమాన్యాన రెండు, ప్రయివేటురంగంలో రెండు ఇంజనీరింగ్ కళాశాలలున్నాయి తృతీయ ప్రణాళికా కాలంలో కేంద్ర ప్రభుత్వం తరపున కేరళలో ఒక ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలను నెలకొల్పుతారు

కేరళలో వైద్యకళాశాలలు రెండు వున్నాయి మరొక దానిని త్వరలో నెలకొల్పబోతున్నారు.

తృతీయ ప్రణాళికలో రాష్ట్రంలో సాంకేతిక విద్యకోసం 8 కోట్ల 78 లక్షల రూపాయలు కేటాయించారు.

వయోజన విద్యా ప్రాధాన్యం

న్యూఢిల్లీ, జూలై 15

తృతీయ ప్రణాళికా కాలంలో వయోజన విద్యా పథకాలను ఇతోధికం చేయాల్సిన ఆవశ్యకతను కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ప్రేమ్ కృపాల్ ఇటీవల ఒక సందర్భంలో చెప్పారు

గత దశాబ్దకాలంలో అక్షరాస్యత 17 శాతంనుండి 24 శాతానికి మాత్రమే పెరిగింది. వీరిలో పురుషులసంఖ్య 34 శాతమూ, స్త్రీల సంఖ్య 13 శాతం మాత్రమే.

పనిపోయిన తంతి తపాలా ఉద్యోగులు

తిరిగి పనిలోకి తీసుకోవాలని కార్మికుల డిమాండ్

హైద్రాబాదు, జూలై 15

నిరుడు జరిగిన కేంద్రప్రభుత్వోద్యోగుల సమ్మెలో పాల్గొన్నందుకు పనినుండి తొలగింపబడిన 18 గురు ఆంధ్రప్రదేశ్‌లోని తంతి - తపాలా ఉద్యోగులను తిరిగి వెంటనే పనిలోకి తీసుకోవాలని యీనెల 12 న ఇక్కడ జరిగిన తంతి-తపాలా ఉద్యోగుల సభలో డిమాండ్ చేశారు.

జాతీయ సిక్కుల సదస్సు

అంబాలలో జూలై 30 న

న్యూఢిల్లీ, జూలై 15

జాతీయ సిక్కుల సదస్సును జరపాలను కొంటున్న వారి తరపున ఏడుగురు సభ్యులతో కూడిన ఒక ప్రతినిధి వర్గం నేడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీసంజీవరెడ్డిని కలుసుకొని సంభాషణలు జరిపారు

సదస్సు ఆహ్వాన సంఘాధ్యక్షుడైన శ్రీ బవాదసవానందసింగ్ ఈ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించారు పంజాబీసుబా కోసం అకాలీలు సాగించుతున్న ఆందోళనను విమర్శించుతూ, ఇలాంటి మత సంబంధమైన కోర్కెను అంగీకరించరాదనీ, ప్రభుత్వం ఈ ఆందోళనకు ఏ మాత్రం తలొగ్గరాదంటూ ఈ ప్రతినిధివర్గంవారు ప్రధానమంత్రికి ఒక విజ్ఞాపనపత్రాన్ని సమర్పించారు

భాషా సమస్యను గురించి వీరు తమ విజ్ఞాపనపత్రంలో ప్రస్తావించి, లౌకిక రాజ్య ఆశయాలననుసరించి పంజాబీ భాషకు న్యాయమైన స్థానం వుండేటట్లు చూడవలసిందిగా కోరారు

జాతీయ సిక్కుల సదస్సు జూలై 30 వ తేదీన అంబాలాలో జరుగుతుంది.

మొదటిసారిగా దేశంలో తయారైన గడియారాలు

నెలాఖరులో అమ్మకానికి సిద్ధం

కలకత్తా, జూలై 15

విదేశాలనుండి తెప్పించిన విడిభాగాలను కూర్చి భారతదేశంలో తయారుచేసిన గడియారాలు ఈ నెల ఆఖరులో మార్కెట్‌లో అమ్మకానికి సిద్ధంగా వుంటాయని హిందూస్థాన్ యంత్రపరికరాల ఫాక్టరీ మేనేజింగ్ డైరక్టరు శ్రీ కె యం మథుల్లా నేడు విలేకరులకు చెప్పారు.

మథుల్లా జపాన్‌లో పర్యటించి నేడిక్కడకు వచ్చారు. ఒక జపాన్ గడియారం కంపెనీ సహాయంతో భారతదేశంలో గడియారాల ఉత్పత్తి ప్రారంభం కానున్న విషయం పాఠకులకు విదితమే.

గడియారాలు తయారు చేసేందుకు అవసరమయిన సాంకేతిక శిక్షణపొంది 52 మంది భారత ఇంజనీయర్లు నేడు జపాన్‌నుండి మథుల్లాతో తిరిగి వచ్చారు, రెండవ జట్టు త్వరలోనే జపానుకు వెళుతున్నది.

సహకారోద్యమ ప్రభావం

భవిష్యత్తులో హెచ్చుగా వుండగలదని వెల్లడి

మీరట్, జూలై 16

సహకార ఉద్యమ ప్రభావం తృతీయ ప్రణాళికాకాలంలో ఒక్క వ్యవసాయంమీదనే గాక, గ్రామీణ, లఘుపరిశ్రమలన్నింటిపైనా బాగాపడ గలదని నేడిక్కడ ప్రణాళికాసంఘ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ అన్నారు.

వాణిజ్య, వ్యాపారాలపైనా, అత్యవసర వస్తువుల సరఫరాపైనా, గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా, గృహనిర్మాణం మొదలంగాగల వాటిపై కూడా సహకార ఉద్యమ ప్రభావం వుండగలదన్నారు.

ఇక్కడికి 12 మైళ్ళదూరంలో గల ఒక గ్రామంలో భారత సేవకసమాజ్ యాజమాన్యానగల లోక్ కార్య క్షేత్రం వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ శ్రీమన్నారాయణ ప్రసంగించారు

సరియైన సహకార ఉద్యమం పునాదులపైన భారతదేశంలో సోషలిస్టు సమాజాన్ని నిర్మించుకో గలమని ఆయన చెప్పారు.

తృతీయ ప్రణాళికా కాలంలో ప్రాథమిక సహకార సంఘాల సంఖ్య 2,40,000 కు పెరుగగలదని ఆయన చెప్పారు

బర్మాలో షాన్ తిరుగుబాటుదారులపై ప్రభుత్వ సైనికులు సాగించిన దాడిలో 33 మంది తిరుగుబాటు దారులు చనిపోయారు

2600 సంవత్సరాల నాటి ఆభరణాలు

కజక్‌స్తాన్‌లో దొరికినవైనం

న్యూఢిల్లీ, జూలై 16

సోవియట్ దేశంలోని ఆగ్నేయ కజక్‌స్తాన్‌లో చిలిక్టా లోయలో ఒక సమాధిని త్రవ్వగా అతి ప్రాచీనమైన ఆభరణాలు దొరికాయి ఇవి 2600 సంవత్సరాల కాలంనాటికి చెందినవని సోవియట్ పండితులు అభిప్రాయ పడుతున్నారని 'టాస్' వార్తాసంస్థ తెలుపుతోంది

ఈ ఆభరణాలు అతి నైపుణ్యంతో చేయబడినట్లుగ స్పష్టమవుతున్నదనీ, వివిధ జంతువుల బంగారు ప్రతిమలు చెక్కబడివున్నాయనీ తెలుస్తోంది

గుంటూరులో మశూచి

గుంటూరు, జూలై 14

గుంటూరులో ముగ్గురికి మశూచి సోకినట్లుగా నిన్నటిరోజున పురపాలక సంఘ హెల్త్ ఆఫీసరుకు చేరిన సమాచారాన్నిబట్టి తెలుస్తోంది

ఆరోగ్యశాఖ వారిని హెచ్చరించింది పట్టణంలో టీకాలు వేస్తున్నారు (వి వి)

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం
విద్యుచ్ఛక్తి శాఖ

తెలంగాణా జలవిద్యుత్పథకం
టెండరు ప్రకటన నెం 1
కార్యాలయం ఉత్తర ప్రత్యుత్తరాల నెంబరు సి 48/టి 1/1961

పని పేరు:

ఖైరతాబాద్ సోమాజిగూడ (హైద్రాబాద్) లో బి-259 పి డబ్ల్యు డి ఆవరణలో విద్యుచ్ఛక్తి శాఖ ప్రధాన కార్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణం

పైన ఉదహరించిన పనికి 28-8-1961 తేదీ సాయంత్రం 3 గంటల వరకు విద్యుచ్ఛక్తిశాఖ సివిల్, ఇన్వెస్టిగేషన్ల సూపరింటెండింగ్ ఇంజనీరు సీలు వేసిన టెండర్లను తన కార్యాలయంలో స్వీకరిస్తారు

పనివివరం	సంఖ్య	సుమారుగా పనికయ్యే ఖర్చు	మూలధనం
విద్యుచ్ఛక్తి శాఖ కార్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణం	1	7లక్షలు	17,500

అగ్రిమెంటు ఫారమ్ - లంప్సమ్

డిపాజిటు చేయవలసిన మూలధనం చలానా రూపంలో మాత్రమే స్వీకరించబడుతుంది టెండరు ఖరీదు (అమ్మకంపన్నుతో సహా) రు 25-50 నయాపైసలు ఈ డబ్బును రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలో గాని లేదా, రాష్ట్రంలోని ప్రభుత్వ ట్రెజరీలలో ఎక్కడయినాగాని "XLVI Miscellaneous-M-Misc Sale Of Specifications Andhra Pradesh Electricity Department" అనే పద్దుకు జమకట్టాలి

రు 25-50 లు జమకట్టిన చలానాను జతపరుస్తూ దరఖాస్తు పెట్టుకున్నట్లయితే 28-7-1961వ తేదీనుండి సివిల్, ఇన్వెస్టిగేషన్ల సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయం, ఖైరతాబాద్, హైద్రాబాద్ నుండి ఆఫీసు పనిచేసే రోజుల్లో టెండరు డాక్యుమెంట్లు పొందవచ్చును

సూపరింటెండింగ్ ఇంజనీరు,
సివిల్, ఇన్వెస్టిగేషన్స్

ఒక్కరోజులో అయిదు ఫర్లాంగుల కాల్వ త్రవ్వకం

పూనాకు మంచినీటి సరఫరా చేసేందుకు భారత సైనికుల తీవ్ర ప్రయత్నం

పూనా, జూలై 15

పూనా నగరానికి మంచినీటి సరఫరా ఎక్కువ చేసేందుకై సైనికులు, సైన్య దళాలకు చెందిన ఇంజనీర్లు మూడువేల అడుగుల పొడవుగల ఒక కాల్వను రేపు సాయంత్రంలోపలనే త్రవ్వడానికి అహోరాత్రులు పనిచేస్తున్నారు

ఈ కాల్వ 8 అడుగుల వెడల్పు రెండడుగులు లోతుంటుంది. ఇదిముథానది తూర్పు కాల్వను ముథా ఉపనదితో కలుపుతుంది

లెఫ్టెనెంట్ కర్నల్ కాస్టెలో నాయకత్వాన సైనిక ఇంజనీయర్లు, సైనికులు పనిచేస్తున్నారు ఈ కాల్వ త్రవ్వకంతో వర్షాకాలంలో పూనాకు అవసరమయిన నీటిలో సగం సరఫరా అవుతుంది.

పాలకులుగా ఎన్నికైన వారికి పరిపాలనాజ్ఞానం

న్యూఢిల్లీ, జూలై 15

మన పరిపాలనా వ్యవస్థలో ఉన్నత స్థానాలను నిర్వహించేందుకని ప్రజలచే ఎన్నుకోబడినవారు పరిపాలనా వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించడానికి అవసరమైన సూత్రాలను ముందుగా తెలుసుకొని వుండటం అవసరమని భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి సిన్హా నేడిక్కడ సూచించారు.

పరిపాలనా వ్యవహారాలను బోధించే భారతీయ విద్యాలయ వార్షికోత్సవ సభకు ఆయన అధ్యక్షోపన్యాసమిస్తూ, సంక్షేమరాజ్యంలో పరిపాలనా నిర్వహణకు చాలా ఉన్నత స్థానం గలదని చెప్పారు పరిపాలకులుగా ఎన్నుకోబడే వారికి అందుకు కొంత పరిపాలనా అనుభవాన్ని సంపాదించివుండాలనే షరతు పెట్టడం న్యాయమో, కాదో తనకు తెలియదని అన్నారు ఏమైనా పరిపాలనా వ్యవహారాల్లో కొంత పరిజ్ఞానం వుండి వుండటం అవసరంగా తనకు కనబడుతున్నదని శ్రీ సిన్హా అన్నారు.

వరద బాధితులకు రెడ్‌క్రాస్‌వారి విరాళం

న్యూఢిల్లీ, జూలై 15

భారత రెడ్‌క్రాస్ సొసైటీ ప్రధాన కార్యాలయంవారు ఒరిస్సాలో వరద బాధితుల వినియోగంకోసం అయిదు వేల రూపాయల విలువగల బట్టలు, మందులు వగైరాలను పంపించారు.

భారతదేశంలోని వరద బాధితుల సహాయార్థం ఢిల్లీలోని అమెరికా రాయబారి, భారత రెడ్‌క్రాస్ సొసైటీ వారికి రెండువేల రూపాయల విరాళం పంపించారు.

జూలై 8 వ తేదీన జాతీయ సహాయనిధికి విరాళాలు యివ్వవలసిందిగా ప్రధానమంత్రి విజ్ఞప్తిచేసిన ఫలితంగా జూలై 11 వరకూ ఒక లక్షా 60 వేల రూపాయలకు పైగా వచ్చింది.

టైప్ రైటింగ్ పరీక్షకు దరఖాస్తులు

హైద్రాబాద్, జూలై 15

ఇంగ్లీషు, తెలుగు భాషలలో 1961 అక్టోబరులో జరుగబోయే టైప్ రైటింగ్, షార్టుహాండ్ పరీక్షలకు దరఖాస్తులు స్వీకరించే ఆఖరు తేదీ 1961 ఆగస్టు 16 అని సాంకేతిక విద్యాశాఖ డైరక్టరు ఒక ప్రకటన చేశారు. ఈ తేదీ తర్వాత 15 రోజులవరకు-అంటే ఆగస్టు 31 వరకు ఒక రూపాయి పెనాల్టీ చెల్లించి దరఖాస్తు పెట్టుకోవచ్చు ఈ వివరాలతో త్వరలోనే ఒక గెజెట్ ప్రకటన చేయబోతున్నారు (వి వి)

టెండరు నోటీసు

నెం 3/61-62

పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు, ఆంధ్రప్రదేశ్

1. ఈ దిగువ నుదహరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు నాగార్జునసాగర్ కుడికాలువ సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరు వారిచే (హిల్ కాలనీ, విజయపురి సౌత్) వారి ఆఫీసునందు 10-8-61 తేదీ సాయంత్రం 4 గంటలవరకు తీసుకొనబడును.

వరుస నెం	పని పేరు	ఎర్నెస్టు మని డిపాజిట్	సెక్యూరిటీ డిపాజిట్	కాల పరిమితి
1	నాగార్జునసాగర్ కుడికాలువ మైలు 53/1నుండి 53/3 వరకు త్రవ్వటం	రు 2500	రు 2500	12 మాసములు
2	డిటో మై. 53/3 నుండి 53/5 వరకు త్రవ్వటం	రు. 2800	రు 2800	డిటో
3	డిటో మై 53/5 నుండి 53/7 వరకు త్రవ్వటం	రు 2600	రు 2600	డిటో
4	డిటో మై 53/7 నుండి 54/1 వరకు త్రవ్వటం	రు 3400	రు. 3400	డిటో

2 ఒక్కొక్క పనికి టెండరుఫారముల ఖరీదు సేల్సుటాక్సుతో సహా రు 12-24 (పన్నెండు రూపాయల ఇరువదినాలుగు నయాపైసలు)

3. టెండరుఫారములకు దరఖాస్తు 30-7-61 తేదీలోపుగా పంపవలయును

4 టెండరుఫారములు 31-7-61 తేదీ తరువాత ఇవ్వబడును

5 కంట్రాక్టు ఫారము లంప్‌సమ్

6 టెండరు ఫారముల ఖరీదు పే అండ్ అకౌంట్సు ఆఫీసరు నెం 3 మాచర్ల వారి పేర ఏ ఇండియా స్టేటుబ్యాంక్‌లోగాని, హైదరాబాదు స్టేటుబ్యాంక్‌లోగాని చెల్లించి సదరు డ్రాఫ్టు టెండరుఫారముల దరఖాస్తుతో పంపవలయును. టెండరు ఫారముల ఖరీదు డ్రాఫ్టు అప్లికేషన్‌తో పంపని యెడల సదరు అప్లికేషన్‌లు ఆమోదింపబడవు

(Sd) యన్ వి చలపతిరావు,
సూపరింటెండింగు ఇంజనీరు

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి ప్రమాదం రివిజనిజం

యుగోస్లావియా అనుసరించే ఈ విధానాన్ని తిప్పికొట్టాలని

చైనా, ఉత్తర కొరియాల సంయుక్త ప్రకటన

హాంకాంగ్, జూలై 15

నేటి అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి ముఖ్య ప్రమాదం యుగోస్లావియా రివిజనిజమేననీ, ఆ విషయంలో తాము ఒకే రకమైన అభిప్రాయం కలిగి వున్నామనీ, ఈ ప్రమాదానికి వ్యతిరేకంగా నిర్ణయాత్మక పోరాటాన్ని జరపాలనీ చైనా, ఉత్తర కొరియాలు నేడొక సంయుక్త ప్రకటనలో వ్యక్తపరచాయి

చైనాలో పదురోజులపాటు ఉత్తర కొరియా కమ్యూనిస్టుపార్టీ, ప్రభుత్వ ప్రతినిధివర్గం పర్యటన అనంతరం పెకింగ్‌లో ఈ ప్రకటన వెలువడిందని నవచైనా వార్తాసంస్థ తెలియ జేసింది

యుగోస్లావియా నాయకులు అనుసరించుచున్న రివిజనిజానికి వ్యతిరేకంగా ఖచ్చితమైన పోరాటం సాగించాలని ఆ ప్రకటనలో రెండు దేశాలు స్పష్టం చేశాయి

ఉత్తరకొరియా ప్రధాని కిమిర్ సేన్ నుల్ నాయకత్వాన చైనా సందర్శించిన ప్రతినిధివర్గం ఉత్తరకొరియా రాజధాని ప్యోంగ్‌యాంగ్‌కు చేరుకొన్నది

ప్రపంచ సోషలిస్టు శిబిర ఐక్యతను బలతరం చేసేందుకు, ప్రపంచశాంతి, ప్రజాస్వామ్యం, జాతీయ విముక్తి, సోషలిజం లక్ష్యాల కొరకు తక్కిన శాంతి కాముక ప్రజలతో కలిసి కృషి చేస్తామని రెండు దేశాలు తమ ప్రకటనలో తెలియ జేశాయి

బెర్లిన్ సమస్యపైన, జర్మనీ శాంతి సంధిపైన సోవియట్ యూనియన్ చేసిన ప్రతిపాదనలను తాము బలపరుస్తున్నామని ప్రకటనలో ఉభయ దేశాలు వెలిబుచ్చాయి

ఉభయ దేశాలమధ్య స్నేహ, పరస్పర సహకారాలకై సంధిచేసుకొన్నారనీ, దానిపై రెండుదేశాల ప్రతినిధులు సంతకాలు చేశారనీ ప్రకటన వెలిబుచ్చింది

ఉభయదేశాల అభివృద్ధి కార్యక్రమ నిర్మాణాన్ని ఈ సంధి రక్షించుతుందని [illegible] వ్యక్తపరచింది

జూలై 24 న ప్రదేశ్ శాసనసభ సమావేశం

గవర్నరు ప్రసంగంపై మంత్రివర్గం చర్చ

హైద్రాబాదు, జూలై 15

జూలై 24వ తేదీన సమావేశం కానున్న ప్రదేశ్ శాసనసభలో గవర్నరు చెయ్యబోయే ప్రసంగంపై ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నేడు దీర్ఘంగా చర్చించి తుది రూపం యిచ్చింది

తెలంగాణాలో కల్లుగీతను సహకార సంఘాలకు యివ్వాలా, లేక వ్యక్తులకు యివ్వాలా అనే విషయంపై మంత్రి వర్గం చర్చ కొనసాగించింది ఈ విషయమై మంత్రివర్గంలో తీవ్ర భేదాభిప్రాయం ఉందని తెలుస్తూంది చర్చ ఇంకా పూర్తికాలేదు

బిగంపేటకు సెక్రటేరియట్‌ను మార్చాలన్న నిర్ణయం పైకూడా చర్చ కొనసాగింది ఈ నిర్ణయం చేయడానికి గల పరిస్థితులను వివరిస్తూ ఒక పత్రికా ప్రకటన చేయాలని మంత్రివర్గంవారు నిర్ణయించారు

గ్రామీణ విశ్వవిద్యాలయాన్ని ఆంధ్రలో నెలకొల్పే విషయమై ఒక ముసాయిదాను మంత్రివర్గం సంసిద్ధపరచింది. దీనిపై శాసనసభ వచ్చే సమావేశంలో చర్చిస్తారు. (వి వి)

గ్రామోద్యోగుల విచారణ కమిటీ

కొత్తసభ్యుల నియామకం

హైద్రాబాద్, జూలై 15

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గ్రామోద్యోగుల విచారణ కమిటీలో మరిద్దరు సభ్యులను నియమించింది

ఈ కమిటీలో ఉన్నిదన్, రామలాల్, కాంతారావుగార్లు ఇదివరకు సభ్యులు ఇప్పుడు శ్రీ కె ఎస్ అనంతరామన్, శ్రీ ఆర్ సి ప్రకాశరావుగార్లను కొత్తగా నియమించారు.

శ్రీ కాంతారావు కమిటీపూర్తిసభ్యుని హోదాలో నియమించబడక పూర్వం కార్యదర్శి సభ్యునిగా వ్యవహరించే వారు

మాస్కోకు గగారిన్ తిరిగి రాక

మాస్కో, జూలై 15

ఐదురోజులు విజయవంతంగా బ్రిటన్‌లో పర్యటించిన ప్రప్రథమ రోదసీయాత్రికుడు యూరీ గగారిన్ నేడు మాస్కో చేరుకొన్నారు

బ్రిటన్‌లో అన్నింటికంటె తనకు నచ్చింది "ప్రజలు" అని గగారిన్ అన్నారు.

మద్యనిషేధ చట్టాన్ని ధిక్కరిస్తూ సారా అమ్మకం

నాగపూర్, జూలై 14

మద్యపాన నిషేధం అమలువల్ల నిరుద్యోగులయినవారికి ప్రభుత్వం పనులు చూపించనందుకు నిరసనగా మద్యపాన నిషేధచట్టాన్ని ధిక్కరించి తాను బహిరంగంగా సారా అమ్ముతానని వార్ధా తెల్లుగాడ్ సమాజ్ వికాస్ మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ బి వై కోరాట్‌కర్ నేడు ప్రకటించారు

పంత్ స్థానంలో శాస్త్రి నియామకం

కాంగ్రెస్ కార్యవర్గంలో

న్యూఢిల్లీ, జూలై, 15

కీర్తిశేషులు గోవిందవల్లభపంత్ స్థానంలో కాంగ్రెసు కేంద్ర కార్యవర్గంలో కేంద్ర హోమ్‌మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి నియమించారు

రోమీ, డైసీ ఇరానీల రష్యా సందర్శన

న్యూఢిల్లీ, జూలై 14

నేటి మధ్యాహ్నం తాష్కెంట్‌కు బయల్దేరి వెళ్ళిన భారత విమాన మొకటి యింజను ఇబ్బందివల్ల మధ్యలోనే తిరిగి పాలం విమానాశ్రయానికి చేరింది

ఈ విమానం సోవియట్ సందర్శనకై 12, 15 సంవత్సరాల వయస్సుగల 10 మంది పిల్లలను తీసుకెళ్తోంది వీరిలో ఇద్దరుపిల్లతారలున్నారు వారు రోమీ, డైసీ ఇరానీలు

విమానం వీరిని తీసుకుని తిరిగి రేపు ఉదయం తాష్కెంటుకు బయలుదేరుతుంది

భారతదేశానికి హామర్షెల్డ్ రాక

పది రోజుల్లోగా

కైరో, జూలై 14

అరబ్ రిపబ్లిక్, భారత దేశాలను ఐరాస కార్యదర్శి హామర్షెల్డ్ పది రోజుల్లో సందర్శిస్తారని ఐరాస సచివాలయం నేడు ధృవపరిచింది

ప్రస్తుతం జెనీవాలోవున్న హామర్షెల్డ్ రేపిక్కడికి రానున్నారు.

ఇక్కడ ఒక వారంరోజు ఉంటారు అరబ్ రిపబ్లిక్, భారతదేశాధిపతులతో సంప్రతించడానికి హామర్షెల్డ్ పది రోజుల్లో వెళ్ళి మళ్ళీ జూలై నెలాఖరులోగానే తిరిగి ఇక్కడికి వస్తారు

చికాగోలో జాతి విద్వేష కల్లోలం వచ్చి ఇద్దరు తెల్లజాతి బాలికలపై ఒక చేతిబాంబు విసిరారు.

కృష్ణమీనన్ ఖండన

(1 వ పేజీ తరువాయి)

సార్లు అన్నారు కాని భారతదేశం తీసుకోనలేదు ఇది స్నేహ ధర్మమా, స్నేహ విరుద్ధమా అన్న ప్రశ్నకు తావులేదు అది మా విదేశాంగ విధానంలో మూలసూత్రం సైనికసహాయము తీసుకోనడంగాని, సైనిక ఒప్పందాలుకాని ప్రపంచంలో శాంతి తీసుకురాలేవని భారతదేశం అభిప్రాయ పడుతూంది

ఇట్టి సహాయం తీసుకొన్న దేశం బలపడటానికి బదులు బలహీనపడుతుంది అనవసరంగా ఆయుధ సేకరణకు దారితీస్తుంది "

పాకిస్తాన్ రానురాను అమెరికా నుండి అధికంగా సైనిక సహాయాన్ని పొందుతూంటే భారతదేశానికి విపత్కరంకాదా? అని ఒకవిలేకరి ప్రశ్నించగా శ్రీ కృష్ణమీనన్ సమాధానం చెబుతూ యిలా అన్నారు

"ఇది పూర్తిగా సైనిక సమస్య భారతదేశం అప్పుడు తన శక్తిస్తోమతలనుబట్టి, వనరులనుబట్టి, అవసరాలను బట్టి ఈ సమస్యను ఎదుర్కోవలసి ఉంటుంది. అయితే భారతదేశం అమెరికాకు వ్యతిరేకంగా ఆయుధ ధారణ చేయగలదా? ఆ విధంగా చేయలేదు అదే విధంగా భారతదేశాన్ని బెదిరించడంకోసం అమెరికా పాకిస్తాన్‌కు సైనిక సహాయం యిస్తున్నదని నేను భావించడంలేదు అయితే సైనిక సహాయం ఎందుకిస్తారో అందరికీ తెలిసిన విషయమే ఇటువంటి ఆయుధ పరికరాలు దుష్టస్వభావుల చేతుల్లోఉంటే ఆచరణలో దాని పర్యవసానంభారతదేశాన్ని బెదిరించడానికేనని స్పష్టం. ఒకవేళ సైనిక సహాయాన్ని మాకు వ్యతిరేకంగా యివ్వకపోయినాసరే. ఈ సైనిక సహాయాలకు, ఒప్పందాలకు మేము ఎన్నడూ ఒప్పుకోము "

పాకిస్తాన్ సరిహద్దులలో భారతదేశ రక్షణ బలాలను కేంద్రీకరించినట్లు అయూబ్ ఖాన్ చెప్పిన మాటలుకూడా పూర్తిగా అర్థరహితమని శ్రీ మీనన్ అన్నారు.

వరద బాధితులకు పంపే పార్శిళ్లు

రైళ్ళలో ఉచిత రవాణా సౌకర్యం

న్యూఢిల్లీ, జూలై 16

కేరళ, మద్రాసు, మైసూరు, మహారాష్ట్ర, ఒరిస్సాల్లో వరద బాధితులకు ఉద్దేశించబడిన వస్తువులకు రైళ్ళలో ఉచిత రవాణా సౌకర్యం వుండగలదని నేడిక్కడ అధికారరీత్యా తెలిపారు

పైన పేర్కొన్న రాష్ట్రాలకు భారతదేశంలో ఏస్టేషన్‌నుండి అయినా పార్శిళ్లు ఉచితంగా పంపవచ్చు అయితే అవి వరదబాధితుల కోసం ఉద్దేశించబడినట్లు పంపించే వ్యక్తి వ్రాసియివ్వవలసి వుంటుంది

వరద నివారణ చర్యలకు హెచ్చు మొత్తం

కేంద్ర ప్రభుత్వం కేటాయించే సూచన

న్యూఢిల్లీ, జూలై 15

ప్రస్తుత ప్రణాళికా కాలంలో వరద నివారణ చర్యలకు హెచ్చు ప్రాధాన్యత ఇవ్వబడుతుందనీ, వరద నివారణ, అందుకు సంబంధించిన యితర పథకాలకు ఇప్పుడు కేటాయించబడివున్న 60 కోట్లరూపాయలు కాకయింకా మరికొంత మొత్తం కేటాయించబడుతుందని యిక్కడ అధికారరీత్యా తెలుస్తోంది.

మామూలుగా అట్టే వరదలకు గురికాని దక్షిణ భారతానికి ఈ సంవత్సరం పెద్ద ఎత్తున వరదవచ్చి, అపారమైన నష్టం కలగడం ప్రత్యేక విషయంగా పరిగణించపడుతోంది

కేరళలో వరదలకు గురైన ప్రాంతాలను పరిశీలించి ఢిల్లీకి వస్తూ కేంద్ర మంత్రులు హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం, జైసుఖ్‌లాల్ హాథీగార్లు కొద్దిరోజుల క్రిందట వరదలకుగురైన భూసా ప్రాంతాన్ని విమానంపై నుండి చూచివచ్చారు

కేంద్ర జలవిద్యుత్ కమీషన్ సభ్యుడు శ్రీ ఆర్. ఆర్. డి. ధిర్ ఒరిస్సాలోని పరిస్థితులను పరిశీలించి రావటానికి వెళ్లారు ఆయన రేపిక్కడికి రాగానే కేంద్ర ప్రభుత్వానికి వివరమైన నివేదిక నొకదానిని సమర్పించగలరు

బంజరు భూముల్ని వేలం వేయరాదు

ఈ కార్యక్రమాన్ని ఉపసంహరించాలని ముఖ్యమంత్రికి వ్యవసాయ కార్మిక నాయకుల విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జూలై 14

ప్రదేశ్ వ్యవసాయ ప్రధాన కార్మికసంఘ కార్యదర్శి శ్రీ టి గోవిందయ్య, కోశాధికారి శ్రీ నందూరి ప్రసాదరావుగారలు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యగారికి ఇటీవల అందజేసిన విజ్ఞాపన పత్రంలో బంజరు భూములను వేలంవేయాలన్న ఉత్తరువును వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు

విజ్ఞాపనపత్రాన్ని ముఖ్యమంత్రికి కార్మికనాయకులు పోస్టుద్వారా అందజేశారు

ఈ విజ్ఞప్తిపత్రంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘ కార్యనిర్వాహకవర్గం రాజమండ్రిలో సమావేశమై బంజరు పంపకాన్ని గురించిచేసిన తీర్మానాన్ని ఉల్లేఖించారు 1954 లో ఆంధ్రశాసనసభ పేదలకు బంజరు భూమిని ఉచితంగా పంచాలని ఏకగ్రీవంగా నిర్ణయం చేసినా, 1961 ఆరంభంలో ముఖ్యమంత్రి రానున్న ఉగాదిలోగా బంజరు పంపకం పూర్తవుతుందని వాగ్దానం చేసినా, ఇంత వరకూ ఆ కార్యక్రమం జరక్కపోగా అనేక రూపాల్లో సాగుదార్లను తొలగిస్తున్నందుకు విచారాన్ని వెల్లడించారు

తెలంగాణాలో 10వత్సరాలబంజరును గైరాన్ భూమిగా ఉంచరాదని కోరారు కృష్ణాజిల్లా కలెక్టర్ క్రింద 28 వేల యకరాల బంజరును వేలంవేయాలని మే 6 వ తేదీని జారీ అయిన ఉత్తరువును ఉపసంహరించుకోవాలని కోరారు లంకభూములను వేలంవెట్టే పద్ధతినీ, ప్రాజెక్టుల క్రిందనున్న భూములను కాల్వలకు అవసరం లేకపోయినా, ప్రభుత్వ ఆధీనంలో వుంచుకొని అమ్మేపద్ధతినీ వదులుకోవాలనికోరారు పేదలు సాగుచేసుకుంటున్న భూములను రిజర్వు ఫారెస్టులలోచేర్చే విధానాన్ని విరమించాలనీ, ఇప్పుడు సాగుచేసుకుంటున్న బంజరు, పోరంబోకు భూములకు పేదల పేరిట పట్టాలివ్వటంతోపాటు, ఉన్న బంజరును కూడా వెంటనే పంచాలనీ, పోరంబోకులలోనూ, బంజరు భూముల్లోనూ ఇళ్లు వేసుకొని నివసిస్తున్న పేదలను ఎవ్వరినీ వెళ్ళగొట్టరాదనీ విజ్ఞప్తి చేశారు

ప్రభుత్వం, అందులోనూ ముఖ్యమంత్రి వెంటనే తగు చర్యలు తీసుకొని లక్షల కొలదిగానున్న పేదలకు తోడ్పడాలని విజ్ఞాపన పత్రంలో శ్రీ నందూరి ప్రసాదరావు, గోవిందయ్యగారలు కోరారు

ద్విసభ్య నియోజకవర్గాల విభజన

జూలై 21 న అభ్యంతరాల పరిశీలన

హైద్రాబాద్, జూలై 15

ద్విసభ్య శాసనసభ, పార్లమెంటు నియోజకవర్గాలను విభజించాలన్న ఎన్నికల సంఘం ప్రతిపాదనకు అభ్యంతరాలు, సూచనలను జూన్ 12 వ తేదీ వరకు అందిన వాటిపై సచివాలయంలోని ఎన్నికలసంఘం గదిలో జూలై 21 వ తేదీన బహిరంగంగా విచారిస్తారు.

ఈ అభ్యంతరాలను, సూచనలను నియోజకవర్గాలవారీగా పరిశీలిస్తారు. ముందు శాసనసభ నియోజకవర్గాలను, ఆ తర్వాత పార్లమెంటు నియోజకవర్గాలను విచారిస్తారు ఎవరయినా స్వయంగా చెప్పుకోదలిస్తే తన స్వంత ఖర్చులమీద ఎన్నికల సంఘంముందు వచ్చి చెప్పుకోవచ్చును. (వి వి)

ఉత్తరాది వ్యాపార సంస్థల పికెటింగ్

ద్రవిడమున్నేట్ర కజగం నిర్ణయం

మధురై, జూలై 16

తమిళనాడులోని ఉత్తరాది వారి వ్యాపారసంస్థలముందు పికెటింగ్ జరపాలని, ఇక్కడ జరుగుతున్న ద్రవిడ మున్నేట్ర కజగం తృతీయ మహాసభ నిర్ణయించింది.

కాశ్మీర్ సమస్యలో అమెరికా జోక్యం

కెన్నడీ తనతో వ్యక్తపరచినట్లు అయూబ్ ఖాన్ వెల్లడి

కరాచీ, జూలై 15

కాశ్మీర్ వివాదాన్ని "శాంతియుతంగానూ, న్యాయంగానూ" పరిష్కరించడంలో అమెరికా తన సహకారం అందజేస్తుందని అమెరికా అధ్యక్షుడు కెన్నడీ తనతో అన్నట్లు పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ నేడిక్కడ అన్నారు

కరాచీనుండి వెలువడే దినపత్రిక "డాన్"కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రసంగిస్తూ అయూబ్‌ఖాన్ ఇంకా ఇలా అన్నారు

"కాశ్మీర్ వివాదాన్ని పరిష్కరించడంలో ప్రత్యామ్నాయ సూచనగా స్వతంత్ర కాశ్మీర్ అనే అంశం కెన్నడీతో జరిపిన చర్చల్లో ప్రస్తావనకు వచ్చిందనడం నిజంకాదు

భారతదేశానికి అమెరికా సైనిక సహాయం గురించి గతంలో మనకు కొన్ని సందేహాలుండేవి. కాని కెన్నడీతో జరిపిన చర్చలవల్ల అవన్నీ నివృత్తి అయ్యాయి వాషింగ్టన్‌కు వెళ్ళక ముందు మనకందిన సమాచారం కొంతవరకునిజంకాదని తేలిపోయింది. పాకిస్తాన్ రక్షణ కెలాంటి ప్రమాదం లేదని వాషింగ్టన్ చర్చలు ధృవపరిచాయి

కెన్నడీతో జరిపిన చర్చలవల్ల ఈ ఉభయ దేశాలమైత్రి బాగా పటిష్ఠవంతమైంది రెండుదేశాలు మరింత సన్నిహితం కాగలిగాయి "

విజయవాడ పౌరులకు జిల్లాకలెక్టరు విజ్ఞప్తి

విజయవాడ, జూలై 15

కృష్ణానది వరదప్రమాదం హెచ్చుగా ఉందనీ, అందువలన విజయవాడ పౌరులు అవసర పరిస్థితులలో సహాయం చేయటానికి సిద్ధంగా ఉండాలనీ కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీరామ్ కె తేపాగారు నేడు విజ్ఞప్తి చేశారు.

వరదవలన ప్రమాదంఉన్న ప్రాంతాలలో ప్రజల సహాయార్థం లాంచీలను, పడవలను సిద్ధంగా ఉంచామని విలేకరులతో మాట్లాడుతూ వివరించారు.

పులిగడ్డ అక్విడెక్టుపై ఒక అడుగు వరదనీరు ప్రవహిస్తోందనీ, అక్విడెక్టుపై రాకపోకలను నిలిపివేశామనీ చెప్పారు

కాశ్మీర్ సమస్యమీద పాకిస్తాన్ ఆయుధం చేతబూనదని పాకిస్తాన్ తాత్కాలిక విదేశాంగమంత్రి భుట్టో చెప్పారు.

కాశ్మీర్ వివాదం·

శ్రీ నెహ్రూకు కెన్నడీ నచ్చచెప్పగలడట

అమెరికాలో పాకిస్తాన్ అధ్యక్షుని ప్రకటన

వాషింగ్టన్, జూలై 16

కాశ్మీర్ సమస్యపై భారత, పాకిస్తాన్‌ల మధ్య వచ్చిన తగాదాను పరిష్కరించుకోవలసిన అవసరాన్ని గురించి, అమెరికా అధ్యక్షుడు కెన్నడీ భారత ప్రధాని నెహ్రూకు నచ్చచెప్పడానికి అంగీకరించారని అధ్యక్షుడు అయూబ్ ఖాన్ నేడిక్కడ చెప్పారు

ఈ సమస్యమీద ప్రధాని నెహ్రూతో అధ్యక్షుడు కెన్నడీ "చాలాదూరం పోగలరని" అన్నారు

అమెరికారేడియో, టెలివిజన్ గోష్ఠిలో అయూబ్‌ఖాన్ మాట్లాడారు

తాను అమెరికా రావడం, కెన్నడీతో సంప్రతించడం "చాలా చాలా జయప్రదమైంది" అని అన్నారు

ఐక్యరాజ్యసమితిలో చైనాకు స్థానమివ్వాలనీ, ఆ ప్రతిపాదన వచ్చినప్పుడు పాకిస్తాన్ దానిని బలపరచగలదనీ చెప్పారు

పాకిస్తాన్‌కూడ భాగస్వామిని అయిన ఆగ్నేయాసియా సైనికకూటమి ఏదైనా సంక్షోభం వచ్చినపుడు తక్షణమే చర్య తీసుకోగల సంస్థకాదన్నారు

నిరాయుధీకరణపై మాట్లాడుతూ ఏదో ఒక రకమైన ప్రపంచ ప్రభుత్వం ఏర్పడేవరకు ప్రపంచంలో ఘర్షణలు తప్పవన్నారు

కాశ్మీర్ వివాదాన్ని ప్రస్తావించి, దానిని పరిష్కరించకపోతే ఈ రెండు దేశాల సైన్యాలు ఎదురు బదురుగా నిలబడివున్న పరిస్థితినుండి అన్నిరకాల ప్రమాదాలు సంభవిస్తాయని చెప్పారు

కాశ్మీర్ వివాదంలో ప్రధాని నెహ్రూకు నచ్చచెప్పడానికి, అధ్యక్షుడు కెన్నడీ ఎంతదూరం పోగలడని ఒక విలేకరి ప్రశ్నించగా, తానీ విషయమై కెన్నడీతో చర్చించాననీ, ఇప్పుడాయన ఎంతదూరం పోగలడో చూద్దామనీ అన్నారు చాలాదూరం పోగలడనే భావిస్తున్నానని చెప్పారు

అమెరికా అధ్యక్షుడు మధ్యవర్తిత్వము వహించడానికి అంగీకరించారా అని అడుగగా "సరే, ఆ సమస్యను పరిష్కరించాలని అంగీకరించారు ప్రధాని నెహ్రూతో యీవిషయాన్ని ప్రస్తావించడానికీ, దానిని పరిష్కరించవలసిన అవసరాన్ని గురించి నచ్చచెప్పడానికి అంగీకరించారు" అని జవాబిచ్చారు

విజయవాడ - హైద్రాబాద్ రోడ్డుకు గండి.

బస్సు వేళలలో మార్పులు

విజయవాడ, జూలై 15

కృష్ణానది వరదవలన, విజయవాడ - హైదరాబాద్‌రోడ్డు ఇబ్రహీంపట్నం, ఆపైన మునిగిపోయినందున బస్సు వేళలలో మార్పులు చేశామని ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణాసంస్థ పౌర సంబంధాల ఉద్యోగి శ్రీ కె ఆర్ కె ప్రసాద్ తెలియ జేస్తున్నారు.

మచిలీపట్నం-హైద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ మామూలుగానే మచిలీపట్నంలో బయలుదేరి విజయవాడ చేరి విజయవాడ నుండి జగ్గయ్యపేట మీదుగా గాకుండా, గుంటూరు మీదుగా పోతుంది

డీలక్సు బస్సు విజయవాడనుండి మామూలుగానే ఉదయం 6-45 గంటలకు బయలుదేరి గుంటూరుమీదుగా హైదరాబాద్ వెళ్తుంది

విజయవాడ-జగ్గయ్యపేటల మధ్య, విజయవాడ - సూర్యాపేటల మధ్య బస్సులను మామూలుగా నడపకుండా నామమాత్రంగా బస్సులు నడుపుతారు.

రోడ్డు మునిగిపోయిన చోట్ల పి డబ్ల్యు డి. శాఖవారు ప్రయాణీకులను దాటించటానికి లాంచీలను ఏర్పాటు చేశారు

సినిమా నటులు

సినిమానటి మరియు నటులుగా నుండుటకు కోరికగల యువతీ యువకులు ఉచిత ప్రాస్పెక్టసు కొరకు వెంటనే వ్రాయండి మంచి భవిష్యత్తు కలదు

ANAND FILM SERVICE,
Durgiana, (C 70) AMRITSAR

ఎలక్ట్రిక్ & రేడియో గైడ్

117 చిత్రములతో ముచ్చటగొలిపే మూడురంగుల జాకెట్‌గల అద్వితీయమైన పుస్తకముద్వారా రు. 15/-లతో ఇంటిలో స్వంతగా రేడియో తయారుచేసి డబ్బు ఆదాచేయుటకు తోడ్పడును రేడియో రిపేరింగ్, వైరింగ్, ఎలక్ట్రిసిటీ పరిశ్రమలకు మరియు అన్ని మెకానిజములకు సంబధించిన నిజమైన మెకానిక్‌గా తయారగుటకు తోడ్పడును ఎన్‌లార్జ్‌డ్ కొత్త పుస్తకము రు 5/- ప్రతి పుస్తకానికి వి. పి. చార్జీలు రు 1/- అదనము

GLOBE BOOK DEPOT (V A)
Post Beat 23, Aligarh City

జూలై ఆఖరులోగా జాతీయ ప్రభుత్వం

లావోస్‌లో సంభవమని భారత రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ ఆశాభావం

న్యూఢిల్లీ, జూలై 15

ఈ నెలాఖరులోగా లావోస్ సమస్య పరిష్కారం కావచ్చుననీ, అక్కడున్న మూడు పార్టీలతో జాతీయ ప్రభుత్వం ఏర్పడవచ్చుననీ భారత రక్షణమంత్రి శ్రీ వి కె కృష్ణమీనన్ నేడిక్కడ వ్యక్తపరచారు

నేటి ఉదయమే జెనీవానుండి తిరిగి వచ్చిన శ్రీ మీనన్ జెనీవాసమావేశంలో భారతదేశం ప్రతిపాదించిన ముసాయిదా ప్రతిపాదనలపై వ్యాఖ్యానిస్తూ ఇలా అన్నారు

"మితవాదవర్గ బౌనోమ్ ముఠా కన్నా, పాథెట్ లావో దళాలకన్నా, తటస్థ శక్తుల నాయకుడు సౌవన్నా ఫౌమా బలమే పెద్దది ఈ వర్గం సహకారంలేకుండా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం పాథెట్ లావోవల్ల అయ్యేపని కాదు జాతీయ ప్రభుత్వంలో పాథెట్ లావోకు అధిక ప్రాధాన్యం వచ్చే అవకాశంకూడా లేదు

జాతీయ ప్రభుత్వ ఏర్పాటుతో ఈ భేదాలన్నీపోయి కొత్తపరిస్థితి ఏర్పడుతుంది జూరిక్ సమావేశంలో మూడు పార్టీలు కూడా లావోస్ తటస్థ విధానాన్ని చేపట్టాలని అంగీకరించాయి తటస్థవిధానాన్నుండి తప్పుకొన్న ఏపార్టీకికూడా జాతీయ ప్రభుత్వంలో చోటుండదు

కొన్ని సవరణలతో భారత ప్రతిపాదనలను అందరూ అంగీకరించవచ్చు భారత ప్రతిపాదనలపట్ల లావోస్ ప్రతినిధివర్గం ఆనందంగా ఉన్నది

లావోస్ సార్వభౌమాధికారంగల దేశంగా రూపొందాలనే దృష్టినుండి భారతదేశం ఈ సమస్యను పరిశీలిస్తున్నది ఆదేశం మరే యితర దేశంకింద గాని, ధర్మకర్తృత్వ ప్రాంతంగాగాని వుండరాదు

1954 జెనీవా ఒప్పందం నాటి పరిస్థితికీ, నేటి పరిస్థితికీ తేడావున్నది అప్పుడు ఫ్రెంచివారు ఉపసంహరించుకోవడమే సమస్యకాగా, నేడుఅంతర్యుద్ధం ఒక సమస్య అయింది

లావోస్ తటస్థదేశంగా వుండాలని తాము కోరుతున్నట్లు లావోస్‌లోని అన్నిపార్టీలు ప్రకటించాలనీ, లావోస్ తటస్థ విధానాన్ని గౌరవించుతామని జెనీవాలో ప్రస్తుతం సమావేశమయ్యే రాజ్యాలు, ప్రపంచంలోని తక్కిన రాజ్యాలు స్పష్టంగా ప్రకటించాలని భారతప్రతిపాదనకోరుతున్నది అలాంటి ప్రకటన లావోస్‌పార్టీలు ఇంతవరకూ చేయలేదు జాతీయ ప్రభుత్వ స్థాపన తర్వాతనే లావోస్ అలాంటి ప్రకటన చేయగలుగుతుంది

లావోస్ ప్రకటించిన అనంతరం జెనీవా సమావేశం అదే ప్రకటన చేస్తుంది ఈరెండు ప్రకటనలుకలసి అంతర్జాతీయ ఒప్పందంగా రూపొందుతాయి.

లావోస్ ప్రభుత్వం అంగీకారం పొందకుండా అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం పనిచేయ జాలదు. పర్యవేక్షక సంఘం ఎంత అంతర్జాతీయస్థాయి కలిగి ఉన్నప్పటికీ, సార్వభౌమాధికారం గల ప్రభుత్వ అంగీకారం లేందే ఆ దేశంలో తిరుగాడ జాలదు.

జాతీయప్రభుత్వం ఏర్పడితే యుద్ధ విరమణకు సంబంధించిన సమస్యలన్నీ రద్దయిపోతాయి. లావోస్ జాతీయ ప్రభుత్వంఅప్పజెప్పేపనులు, తటస్థవిధానానికి సంబంధించిన కార్యక్రమాలను పర్యవేక్షక సంఘం నిర్వహించుతుంది జాతీయ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పర్యవేక్షక సంఘం మెజారిటీ అభిప్రాయాలప్రకారం పనిచేయాలా? లేక ఏకాభిప్రాయం ప్రాతిపదికగా పనిచేయాలా అనే సమస్య కూడా అవాస్తవికమై పోతుంది

లావోస్ సమస్యకు భారత ప్రతిపాదన పరిష్కారాన్ని చూపిస్తున్నది

ఈ నెలాఖరులోగానే జాతీయ ప్రభుత్వం ఏర్పడుతుందని సౌవన్నా ఫౌమా గట్టిగా నమ్ముతున్నారు."

లయోలా కాలేజీ విద్యార్థి సంఘ ఎన్నికలు

విజయవాడ, జూలై 15

నేడిక్కడ స్థానిక ఆంధ్ర లయోలా కాలేజీ విద్యార్థి యూనియన్ కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. శ్రీ కె రంగారావు (బి. యస్ సి. ఆఖరు సంవత్సరం) అధ్యక్షులుగాను, శ్రీ ఎ భవానీప్రసాద్ (బి యస్ సి రెండవ సంవత్సరం) కార్యదర్శిగాను ఎన్నికయ్యారు

కాంగో పార్లమెంటు చట్టబద్ధం కాదట

మళ్లీ సమావేశ పరచడాన్ని అంతర్జాతీయ తటస్థ న్యాయమూర్తులకు నివేదించాలనికాటంగావాదన

ఎలిజబెత్‌విల్లీ, జూలై 15

కాంగో పార్లమెంటు సమావేశం కావడం చట్ట విరుద్ధమనీ, ఈ విషయంపై తీర్పు చెప్పడానికి అంతర్జాతీయ తటస్థ న్యాయమూర్తులను నియమించాలనీ కాటంగా ప్రభుత్వం నేడు ఒక పత్రంలో తెలియజేసింది

కాంగో అధ్యక్షుడు కసవూబూకు, [illegible] కాటంగా సమాచార మంత్రి పంపిన పత్రంలో ఇంకా ఇలా వున్నది

"విలువ కోల్పోయిన శాసనం ఆధారంగా ఇప్పుడీ పార్లమెంటు వున్నది

"పార్లమెంటును తిరిగి సమావేశపరచడం చట్టసమ్మతమో, కాదో నిర్ణయించడానికి అంతర్జాతీయ తటస్థ న్యాయమూర్తులను నియమించాలి

"పార్లమెంటు ఉభయ సభలు రద్దు అయిపోయినట్లుగా మేము భావిస్తున్నాము."


ఒళ్లు నొప్పులా?
రవ్వంత
అమృతాంజనము
రాయండి
నిమిషంలో నొప్పి తగ్గుతుంది

జలుబూ, జ్వరాలూ ఒళ్లు నొప్పులు — వీటన్నిటికీ అమృతాంజనం ఉపయోగించండి మీ కుటుంబానికది శ్రీరామరక్ష. నొప్పి కలిగినప్పుడు ఒక్క పిసరు రాస్తే చాలు ఇంట్లో ఒక్క సీసా ఉంటే, వెలల తరబడి ఆటివస్తుంది.

అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు-4
బొంబాయి ! కలకత్తా ! న్యూఢిల్లీ !

సంపాదకవర్గం : మోటూరు హనుమంతరావు (అధ్యక్షుడు) కాట్రగడ్డ రాజగోపాలరావు, ఏటుకూరి బలరామమూర్తి, విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫునఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్సు, విజయవాడ-2.